PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.



ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment – హైదరాబాదు – శనివారం – 12-4-1986 – సంపుటం: 73 – సంచిక: 10 – పుటలు: 8 – వెల: 70 పైసలు – HYDERABAD EDITION

తెలుగుగంగకుఅడ్డుపడము:ముగ్గురు ముఖ్యమంత్రులూతేల్చుకోండి:ప్రధాని

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 11:

తెలుగుగంగ ప్రాజెక్టుకు కేంద్రం అడ్డు ఏమీలేదని, ఈ విషయం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక ముఖ్యమంత్రులు తేల్చుకోవలసి వుందని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి నేటిరాత్రి ఇక్కడ విమానాశ్రయంలో విలేకరుల ప్రశ్నలకు, జవాబిస్తూ అన్నారు.

తెలుగుగంగతోసహా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఆమోదంకోసం పంపించిన అనేక నీటిపారుదల ప్రాజెక్టులకు ఆమోదం ఇవ్వటంలో జాప్యం ఎందుకు జరుగుతున్నదని ప్రశ్నించగా, ఈ విషయంలో కేంద్రం అటకం ఏమీలేదని శ్రీ రాజీవ్ గాంధి స్పష్టంచేశారు. ఆ సమయం ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు ప్రధాని పక్కనే వున్నారు.

మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మధ్య వంతకాలు జరిగిన ఒప్పందానికి, తెలుగుగంగ ప్రాజెక్టు రూపకల్పనకు తోడ్పడుదని ప్రధాని అన్నారు.

"నీరు వుందని ఆంధ్రప్రదేశ్ అంటున్నది. లేదని ఎగువరాష్ట్రాలవాడు అంటున్నాడు. ఈ విషయంలో కేంద్రం తోడ్పడాలనే ముగ్గురు ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాసింది" అని ప్రధాని పేర్కొన్నారు.

తెలుగుగంగ ప్రాజెక్టు ఆమోదం గురించిన సమస్యలు ఈ రాత్రికి ముఖ్యమంత్రి శ్రీ రామారావుతో చర్చించబడుతుంటే ప్రధానమంత్రి తెల్పారు.

పోలవరం ప్రాజెక్టు వివరాలు ఇంకా పార్లమెంటుకు అందవలసివుందని శ్రీరాజీవ్ అన్నారు.

"ఆంధ్రప్రదేశ్ కాపవివరయంలో శ్రీ రామారావుగారు అందోళన చెందేట్లుగావుంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

వెంటనే ముఖ్యమంత్రి శ్రీ రామారావు బలీ కిగా మాట్లాడుతూ మా పార్టీ ప్రజాస్వామ్యంపై ఆధారపడివుందని అన్నారు.

ఖమ్మంజిల్లా గిరిజన ప్రాంతాల పర్యటన జయప్రదమయిందని ప్రధానమంత్రి అంటూ, అభివృద్ధిలో గిరిజనులు ఇంకా బాగా వెనుకబడి వున్నారని అన్నారు.

ప్రధానమంత్రి విజయవాడ సమీపంలోని మైలవరం దగ్గరికి చెందిన ప్రత్యేక విమానంలో రాత్రి 7-30 గంటలకు ఇక్కడకు వచ్చారు. ఆయనవెంట ఆయన పత్ని శ్రీమతి సోనియాగాంధి, కేంద్ర పౌరసరఫరా, వాణిజ్యశాఖలమంత్రి శ్రీ పి. శివశంకర్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జలగంవెంగళరావు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శాసనసభలో కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ ఎం.బాగారెడ్డి, ఎ.ఐ.సి.సి.(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ భగవత్ జాఖడ్ వగైరా పున్నారు.

శ్రీ రాజీవ్‌గాంధీ విమానం నుంచి దిగగానే రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషీ, ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు, హైదరాబాదు మేయర్ శ్రీ పగిళ్ల రావు ఆయనకు పుష్పహారాలు సమర్పించి స్వాగతం చెప్పారు.

ప్రధాన మంత్రికి విమానాశ్రయంలో స్వాగతం చెప్పిన వారిలో మాజీ గవర్నర్లు డా. ఎం.చెన్నారెడ్డి, శ్రీకోనప్రభాకరరావు, రాష్ట్రశాసనసభ సభాపతి శ్రీ జి. నారాయణరావు, ఉపసభాపతి శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ భాస్కరన్, మాజీ ముఖ్యమంత్రులు శ్రీ కె. విజయభాస్కర రెడ్డి, శ్రీ భవనంవెంకట్రామ్, తెలుగు దేశంపార్లమెంటరీపార్టీ నాయకుడుశ్రీ వి. ఉపేంద్ర, పలువురుపార్లమెంటు సభ్యులు శాసన సభ్యులు, అధికార, అనధికార ప్రముఖులు వున్నారు. విమానాశ్రయం వెలుపల వేలాది మంది ప్రజలు ప్రధానికి స్వాగతం చెప్పారు.

స్టాప్ కళాశాలకు వెళ్ళేముందు రాజ్ భవన్‌లో ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి హైదరాబాద్ నగర పాలక సంస్థలోని 24 మంది కాంగ్రెస్ కార్పొరేటర్లను, నలుగురు మాజీ మేయర్లను కల్పుకున్నారు. వి.వి.సి. అధ్యక్షులు శ్రీ వెంకటరావు వారిని ప్రధానికి పరిచయం చేశారు. కార్పొరేటర్లు అంతా ఐకమత్యంతో పౌర సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిందని వారికి ప్రధాని హితవు చెప్పినట్లు తెలిసింది.

"మన ప్రభుత్వం వుందా లేదా అని గాక పౌర సమస్యల పరిష్కారంలో మీ పదవులనుబట్టి ఉపయోగించండి" అని ప్రధాని వారిని కోరినట్లు తెలిసింది. రాజ్‌భవన్‌కు వచ్చినమేయర్లే శ్రీ పగిళ్ల రావు తన వాహనాన్ని లోనికి రావివ్వ లేదని ప్రధానికి ఫిర్యాదు చేయగా, అందుకు ప్రధాని విచారం వెలిబుచ్చినట్లు తెలిసింది.

అనంతరం పద్మారావు నగర్ కార్పొరేటర్ శ్రీ రామారావు ప్రధానికి వెయ్యి నూటపదహారురూపాయల చెక్కును పార్టీ నిధికి విరాళంగా ఇచ్చారు.

తెలుగుగంగగురించి మాటలే తప్ప...

ఇక్కడికి వచ్చేముందు గుంటూరులో జరిగిన ఒక పెద్ద బహిరంగ సభలో కూడ ప్రధాన మంత్రి తెలుగుగంగను గురించి ప్రస్తావించారు.

ఏనాటి నుంచి ఎంత నీరు వస్తున్నదో వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రతిపాదనలు పంపితే తెలుగుగంగ, పోలవరం వంటి పథకాలకు కేంద్రం వెంటనే అనుమతి యివ్వగలదని ప్రధాని అన్నారు.

"ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష ప్రాంతాలకు నీరు అందించే ఈ పథకాలను గురించి చాలా సంవత్సరాలుగా మాటలే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకూ స్పష్టమైన ప్రతిపాదనలు పంపలేదు. తెలుగుగంగకు సంబంధించి ఇందులో సంబంధపడిన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు కలిసికట్టుగా చర్చించి తేల్చుకోవలసి వుంది" అని ప్రధాని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు పిర్యాదులు కొన్నింటిని ప్రస్తావించి ప్రధాని 7వ ప్రణాళికలో రాష్ట్రపారిశ్రామికాభివృద్ధికి రూ 4 వేల కోటు కేటాయించబడ్డాయని అన్నారు. ఈ కేటాయింపువల్ల విశాఖ ఉక్కు, కర్మాగారం, దీపీనగర్, నడికుడి రైలుమార్గం, తెలంగాణాలోని అయుధాల కర్మాగారం, రామగుండం సూపర్‌థర్మల్ కేంద్రం వేగం పుంజుకోగలవని ప్రధాని అన్నారు.

దేశసమైక్యతను, సమగ్రతను పరిరక్షించవలసిందని భారతీయులందరికీ ప్రధాని శ్రీ రాజీవ్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ రాజీవ్ దేశంలోని కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా పంజాబ్‌లో వెర్రివిరగ్గుల దేశ సమైక్యతను, మతసామరస్యాన్ని దెబ్బతీయటానికి ప్రయత్నిస్తున్నారని, వారి ఆటకట్టించాలని పంజాబ్ ప్రజా, కేంద్ర ప్రభుత్వమూ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ బర్నాలాను కోరుతున్నాయని ప్రధాని అన్నారు.

ఆహార పారిశ్రామికోత్పత్తుల పెరుగుదలవల్ల అరవవర్షాణాకా కాలంలో దారిద్ర్యరేఖ దిగువనగల వారికాలం సగం నుండి మూడవవంతుకు తగ్గిందని ప్రధాని అన్నారు.

ప్రధాని రాజీవ్, ముఖ్యమంత్రి ఎన్. టి. ఆర్. తో కలిసి రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలు సందర్శించిన సందర్భంగా ఖమ్మం జిల్లా అన్నవరంలో తీసిన ఫోటో.

కేంద్రం ఉపేక్షకు అసూయే కారణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఏప్రిల్ 11:

తెలుగుదేశంప్రభుత్వానికి ప్రతిపక్షాలు పడ్చేస్తాయనే అసూయ, దురుద్దేశ్యాలతోనే కేంద్రప్రభుత్వంరాష్ట్రానికి సంబంధించిన అనేక పథకాలకు అనుమతి ఇవ్వడం లేదని తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్.భండారుదత్తాత్రేయుడు ఆరోపించారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అధికారంలోకి వచ్చి ఏడాది అయినా రాష్ట్రానికి సంబంధించి ఒక్క పథకానికైనా ఆమోదం ఇచ్చారా అని శ్రీ భండారుదత్తాత్రేయుడు శుక్రవారం పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రశ్నించారు.

తెలుగుగంగ పథకానికి సంబంధించి కేంద్రం అడిగిన వివరణలన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వం సమాధానాలు ఇచ్చినప్పటికీ ఆ ప్రాజెక్టుకు కేంద్రం ఎందుకు అడ్డు చెప్పాలని ఆయన ఆవేశంగా ప్రశ్నించారు.

అదేవిధంగా పవాకారరంగంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నీలగిరిండో పథకం, హైదరాబాదు విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా మార్చడం విశాఖపట్టణాన్ని స్వేచ్ఛావాణిజ్య మండలంగా ప్రకటించడంవంటి పథకాలకు ఎటువంటి అడ్డు ఉండదని, అయినప్పటికీ వీటికి కేంద్రం ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని అయన అడిగారు. వీటివల్ల తెలుగుదేశం ప్రభుత్వానికి పేరు వస్తాయనే దురుద్దేశ్యంతోనే వీటిని కేంద్రం ఆమోదించడం లేదని అయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పథకాలకు సహకరించడంలేదని కేంద్రాన్ని కోరుతున్నామని, స్వార్థంతో అడగడం లేదని. వీటికి రాజకీయాలు ఎందుకు? అని అయన ప్రశ్నించారు.

కేంద్ర మంత్రి శ్రీ జనార్దన్ పూజారి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని. మాట్లాడే పద్ధతి ఇదేనా అని అయన అడిగారు.

సమీక్షా సమావేశాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలును సమీక్షించేందుకు తెలుగుదేశంపార్టీ జిల్లా స్థాయి సమీక్షా సమావేశాలు ఆదివారం నగర్, మెదక్, విశాఖపాదాదు, రంగారెడ్డి జిల్లా సమీక్ష సమావేశాలు జరిపనట్లు అయన చెప్పారు.

ఈ జిల్లాలలో దుర్భిక్ష పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని మంచినీరు పశుగ్రాసం కొరత బాగా ఉన్నదనీ పంటలు బాగా దెబ్బతిన్నాయని శ్రీ నాయుడు చెప్పారు.

తెలుగు గ్రామీణ క్రాంతిపథం వల్ల ప్రజలు అసక్తి చూపుతున్నారనీ. యీ పథకం క్రింద విశాఖపాదాదు జిల్లాలో 220 కె.వి. విద్యుత్ లైను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని అక్కడి ప్రజలు కోరారని అయన తెలిపారు.

సబ్సిడీ బియ్యం, సబ్సిడీ. ధరకు చీర, ధోవతిపథకాలు, బలహీనవర్గాలకు పక్కా గృహ నిర్మాణం మొత్తానికి చాలాచక్కగా అమలు జరుగుతున్నాయనీ. అయన చెప్పారు.

తెలుగు వృత్త సంక్షేమ కార్యక్రమానికి గూడా ప్రజలు అత్యంత అసక్తి చూపుతున్నారనీ. మండలానికి 50 వేలు మొక్కలు పాతాలని లక్ష్యంగా నిర్ణయిస్తే ఒక లక్షమొక్కలు కావాలని వాడు అడుగుతున్నారని అయన చెప్పారు.

సబ్సిడీ ధరకు చీర, ధోవతి పథకం క్రింద అందరికీ దుస్తులు ఇవ్వాలని వాడు కోరుతున్నారన్నారు. రక్షితనీటిసరఫరా పథకాలు కూడా పోటీలుపడి అమలు జరుపుతున్నారన్నారు.

దేశంలో ఏ రాజకీయ పార్టీగూడా ఇంతవరకు పార్టీపరంగా ఇలాంటి నిర్మాణాత్మక కార్యక్రమాలు ఇవ్వలేదని అయన అన్నారు.

ఈ కార్యక్రమాల గూర్చి జిల్లాల నుండి వచ్చిన నివేదికలను పార్టీ అధ్యక్షులు,ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు అందజేస్తామని అయన చెప్పారు.

భూసంస్కరణల చట్టాన్ని అమలు జరిపి, మిగులు భూములను పంచమని ఎక్కడా ఎవరూ అడగలేదని ఒక విలేకరి ప్రశ్నకు శ్రీ నాయుడు సమాధానంగా చెప్పారు.

మండలస్థాయిలో పోటీ పెట్టి బాగా పని చేసిన వారికి రాబోయే కాలంలో గుర్తింపు ఇస్తామని అయన అంటూ సాధారణ సభలను నిర్వహిస్తున్నామని శ్రీ నాయుడు చెప్పారు. ఇంతవరకు మన బూత్ పార్టీ వారిలో కలిగిందనీ అదికుదరకపోతే ఆయన అన్నారు.

మేనెల 1వతేదీ నుండి పార్టీ క్రియాశీలక సభ్యులకు ఐడెంటిటీ తెలుగుదేశంపార్టీ అవిచ్ఛాపం. ఆశయాలు. అభివృద్ధి కార్యక్రమాలు మొదలైన అంశాలపై అన్ని జిల్లాలలో 150 కేంద్రాలలో రెండురోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు.

రెండురూపాయలకు కిలోబియ్యం పథకంవల్ల ఒకపూటైన భోజనంచేయగలగుతున్నామనీ ఈ పథకం లేకపోతే ఈ రాష్ట్రం వదిలి వెళ్లిపోయేవారమని అనేకమంది చెబుతున్నారని అయన అన్నారు.

సిక్కువిద్యార్థిసమాఖ్య ఐక్య అకాలీదళ్‌లో తిరుగుబాటు వర్గాలు

అమృత్‌సర్, ఏప్రిల్ 11
అఖిలభారత సిక్కు విద్యార్థి సమాఖ్యలో అంతర్గత తగాదాలు తుదిదశకు తీరస్థాయికి చేరుకున్నాయి. అకాలీ తత్త్వ ప్రదాసపూజారి కొత్తగా ఏర్పాటు చేసిన బదుగు సభ్యుల ప్రసీడియంను సమాఖ్య చీరిక నాయకుడు (శ్రీ) హర్మీందర్‌సింగ్ కష్లోన్ వ్యతిరేకించారు. కమాండ్ రద్దు సంగా వున్న అడ్‌హాక్ కమిటీని రద్దు చేసి ఈ ప్రసీడియంను ఏర్పాటుచేశారు. కొత్త నిర్ణయంపై . పునరాలోచించాలని శ్రీ కష్లోన్ డిమాండ్ చేశారు.

ఇదిలా వుండగా గుర్దాస్‌పూర్‌జిల్లాకు చెందిన నలుగురు ఐక్య అకాలీదళ్ నాయకులు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. దాదాపోగీందర్‌సింగ్ ప్రభుత్వ కనుసన్నలలో మెలుగుతూ సమాఖ్యను చీలుస్తున్నాడని వారు తమ రాజీనామా పత్రంలో ఆరోపించారు.

వాతావరణం

గరిష్టఉష్ణోగ్రత 40 డిగ్రీలు
కనిష్ట ఉష్ణోగ్రత 26 డిగ్రీలు
గాలిలో తేమ 36 శాతం

నీటి సరఫరా యదాతథం: 3 రోజులకు ఒకసారి ప్రసక్తేలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 11:

జంటనగరాల వాసులకు అవసరమైతే మీర్‌ఆలం చెరువు నుండి గూడా మంచి నీరు సరఫరా చేసేందుకు సర్వసన్నాహాలు చేసినట్లు పురపాలక శాఖామంత్రి శ్రీ కె. కరణేంద్రరావు తెలిపారు.

1973 లో రాజధాని నగరంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు మీర్‌ఆలం చెరువు నీరు మంచి నీటికి వినియోగించడం జరిగిందనీ, ఇప్పుడు ఈ నీటిని రసాయనిక పరీక్షలు జరపగా, నీరు త్రాగడానికి ఉపయోగించవచ్చునని పరీక్షల్లో తేలిందనీ. అందువల్ల ఆ చెరువు నీరు తోడేందుకు మోటారు పంపులు గూడా బిగించామనీ. అయితే ఈ నీటిని సప్లయి చేయడానికి ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి శుక్రవారం పనివాలయంలో పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

ఇక మీదట మూడు రోజులకోకసారి మంచినీరు సప్లయి చేయబడుతుందని వస్తున్న వదంతులను నమ్మవద్దని మంత్రి ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

నగర ప్రజలకు గత డిసెంబర్ 28 నుండి ప్రారంభింపబడిన రోజు విడిచి రోజు నీరు సప్లయిచేసే విధానం జూలై 31 వరకు ఎటువంటి మార్పు లేకుండా కొనసాగుతుందని మంత్రి తెలిపారు. ఈ విధానం క్రింద రోజుకు 33 మిలియన్ గాలన్ల నీటిని సప్లయి చేసేందుకు 0.6 శతకోటి ఘనపుటడుగుల నీరు అవసరమనీ అయితే మూడు రిజర్వాయర్లలో ప్రస్తుతం 1.95 శతకోటి ఘనపుటడుగుల నీరు నిల్వ ఉన్నదని మంత్రి వివరించారు.

ఈనెల 10 వ తేదీ నాటికి హిమాయత్ సాగర్‌లో 1738.58 అడుగులు, ఉస్మాన్‌సాగర్‌లో 1767.12 అడుగుల మండిలో 1648 80 అడుగుల నీరు ఉండగా, గత ఏడాది ఇదే రోజున పై రిజర్వాయర్లలో వరుసగా. 1733.78 అడుగులు.1780.10అడుగులు. 1648 60 అడుగుల నీరు ఉన్నదని శ్రీ సెంకట్రావు తెలిపారు.

ఏంగూడు ప్రాజెక్టు వద్ద 1.2 శతకోటి ఘనపుటడుగుల నీటిని జూన్ నాటికి నిల్వ ఉంచే ఏర్పాట్లు చేయబడుతున్నాయనీ, వచ్చేఏడాది నీటికిఎటువంటిఇబ్బంది ఉండదని అయన చెప్పారు.

జంటనగరాలలో 1238 గొట్టపుబావులు త్రవ్వడం, వాటిలో 1110 బావులకు పంపులు బిగించడం జరిగిందనీ మిగతా వాటికి పంపులు బిగించేపనిజరుగుతోందని అయన చెప్పారు.

284 స్టాటిక్ ట్యాంకులకుస్టాల్ పాకాలు సిద్ధమైనాయనీ, వీటిలో242 పనిచేస్తున్నాయనీ మిగతావి త్వరలో పనిచేయడం ప్రారంభిస్తాయని మంత్రి చెప్పారు.

నీటి సరఫరా గూర్చి ఫిర్యాదులు చేసేందుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అధ్వర్యంలో ఒక మానిటరింగ్ విభాగాన్ని కైరతాబాదు కార్యాలయంలో ఏర్పాటుచేశామని. దీనికి సహాయపడేందుకు 3 ఉప కార్యాలయాలు గూడా ఏర్పాటు చేశామని మంత్రి చెప్పారు.

యువజనకాంగ్రెస్‌కార్యకర్తలకార్లపైరాళ్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
విజయవాడ, ఏప్రిల్ 11:

గుంటూరులో ప్రధాని శ్రీ రాజీవ్ పర్యటనలో పాల్గొనేందుకు ఢిల్లీనుంచి వచ్చిన యువజన కాంగ్రెస్ నాయకులను గన్నవరం విమానాశ్రయంలో శుక్రవారం కలుసుకునేందుకు ఇక్కడనుంచి వెళ్ళిన యువజన కాంగ్రెస్ కార్యకర్తల కార్లపై గన్నవరం వద్ద కొందరు రాష్ట్ర దుష్వర్తనంతో రెండు కార్ల అద్దాలు పగిలాయి.

ఇద్దరు ముగ్గురు స్వల్పంగాగాయపడ్డారు. తెలుగుదేశం కార్యకర్తలు రాష్ట్ర దుష్వర్తనట్లు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు.

ఈ సంఘటనతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొన్నది. పోలీసులు పరిస్థితిని సద్దుబాటు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు బిళ్ళపట్నంలో ప్రధానికి స్వాగతం మిచ్చేందుకు వెడుతూ ఇక్కడ గన్నవరం విమానాశ్రయంవద్ద కోంతసేపు ఆగినప్పుడు తెలుగుదేశం కార్యకర్తలు ఆయనను కలుసుకునేందుకు వెళ్ళారు. ఉభయులూ అక్కడ కొద్దిసేపు సంప్రదింపులు జరిపినట్లు పోలీసు వర్గాలు తెలియజేశారు.

ఇదిలా ఉండగా యువజన కాంగ్రెసు కార్యకర్తలు గుడివాడనాయకుడు వెడుతూ గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన కేంద్రమంత్రి శ్రీ పి.శివశంకర్ పార్టీ పెంటుపనుకుడు శ్రీ కె.సాంబశివరావులకు వినతిపత్రం సమర్పిస్తూ యువజన కాంగ్రెస్ కమిటీ కన్వీనరు నియామకంలో స్థానిక శాసనసభ్యుడు, కాంగ్రెసు కమిటీ కార్యాధ్యక్షుడు శ్రీ వంగవీటి మోహనరంగారావును కాని ఇతర పెద్దలను కాని రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పి.ఎస్. భాస్కరరావు సంప్రదించలేదని పేర్కొన్నారు.

శ్రీ కె. రామకృష్ణ, శ్రీ సి. హెచ్. రమేష్‌బాబు వినతిపత్రం సమర్పిస్తూ, పార్టీని దెబ్బతీసే నాయకుల మాటలకు శ్రీ భాస్కరరావు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు.

35 సంవత్సరాల వయస్సు దాటిన శ్రీ భాస్కరరావు యువజన కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉండటానికి అనర్హులని కూడా వారు ఆపత్రంలో పేర్కొంటూ ఆయనను పదవి నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులు విధానాలు

గుంటూరు, ఏప్రిల్ 11
అహారం, వస్త్రం పంపిణీలకు వచ్చిన రీలు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయంలేని పథకాలను కె.వి. ప్రభుత్వం తమ ఆదాయాలను పెంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు అర్థిక తీర్మానంలో పేర్కొన్నది.

యువజన కాంగ్రెసు (ఐ) సమావేశాలకు కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ శివశంకర్ 10 వ తేదీన ప్రారంభం చేశారు. రాష్ట్ర మంతటనుంచి సుమారు 3 వేల మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ప్రభుత్వం చేస్తున్న ఖర్చు ఆర్థికంగా బలహీన వర్గాల విద్యార్థుల నాదలను తొలగించలేక పోతోందని ఈ తీర్మానం స్పష్టంచేసింది.

ప్రచారం కోసం ఉద్దేశించబడిన ఇలాంటి పథకాలకోసం డబ్బువృధాచేసే బదులు ప్రజలకు సౌకర్యాలు కలిగించే రహదార్ల నిర్మాణం గ్రామీణ విద్యుదీకరణ, గ్రామాలలో మంచినీరు సప్లయి, వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు నిర్ణయించడం. వంటి పనులపై ప్రభుత్వం తమ శక్తి నంతా కేంద్రీకరించాలని తీర్మానం సూచించింది. అత్మవంచనతో కూడిన ఇట్టి విధానాలను పట్టుకొని ప్రేలాడినట్లయితే అది అర్థిక సంక్షోభానికి దారితీయవచ్చని హెచ్చరించింది. నిరుద్యోగం గ్రామాలలో అశాంతి సంభవమని తెలిపింది.

గౌహతి, ఏప్రిల్ 11:
సాలరటి రైల్వేస్టేషన్‌లో నిలిచివున్న 165-అప్ జనతా ఎక్స్‌ప్రెస్‌ను 166-డౌన్ జనతా ఎక్స్‌ప్రెస్ వచ్చి గ్రుద్దగా ఇద్దరు డ్రైవర్లు సహా 23 మంది ప్రయాణికులు గాయపడ్డారు.

ప్రధానితో ముఖ్యమంత్రి సమావేశం

హైదరాబాదు, ఏప్రిల్ 11:
ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు శుక్రవారం రాత్రి ప్రధాని రాజీవ్ గాంధీని రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. సమావేశం 10నిమిషాలపాటు జరిగింది.

7వ విధాన సమీక్ష ప్రస్తుత మరకరంగా కూడా ప్రధానిని కలిశారు.

శంకరానంద్ కె.ఇ.కె. చర్చలు

హైదరాబాదు, ఏప్రిల్ 11
కేంద్ర నీటిపారుదలశాఖమంత్రి శ్రీవి. శంకరానంద్ ఈ శాఖ రాష్ట్ర మంత్రి శ్రీ కె.ఇ. కృష్ణమూర్తితో ఈరాత్రి రాజ్‌భవన్‌లో చర్చలు జరిపారు. కేంద్ర జలసంస్థ ప్రతినిధి శ్రీ ఎం. ఎస్. రావు, రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి. యిరదులు పాల్గొన్నారు. కేంద్రం అనుమతి లభించవలసిన తెలుగుగంగ, యితర ప్రాజెక్టుల గురించి వారు చర్చించినట్లు తెలిసింది. ఈ రాత్రి ఎనిమిదిన్నరగంటలకు ప్రారంభమైన ఆ చర్చలు దాదాపు మధ్యరాత్రిదాకా కొనసాగాయి.

శాంతిభద్రతలపై సీనియర్ అధికారులతో బర్నాలా చర్చలు

చండీగఢ్, ఏప్రిల్ 11:
అఖిలభారత సిక్కు విద్యార్థి సమాఖ్య దమ్‌దమీ తక్సాల్‌లు వచ్చే చేపట్టనున్న సత్యాగ్రహాల్ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పంజాబ్‌ప్రభుత్వం తన యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ఇప్పటి వరకు సిక్కు విద్యార్థిసమాఖ్య, ఐక్య అకాలీదళ్, శివసేనకు చెందిన 700 మంది కార్యకర్తలను అదుపులో తీసుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బర్నాలా సీనియర్ అధికారులు పోలీసు ఉన్నతాధికారులతో సమావేశమై శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. అమృత్‌సర్ జిల్లాలో శుక్రవారం రైలులో కాల్పుల సంఘటనలో గాయపడిన ఒకడు మరణించడంతో మృతులసంఖ్య మూడుకు పెరిగింది. గర్నామ్ సింగ్ హత్యలో సంబంధం వున్న రమణ్‌లాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అనేక పట్టణాలలో కర్ఫ్యూనుసడలించారు.

బాబా ఖరాలాలో గుర్తు తెలియని వ్యక్తులుతుపాకీతోదెబ్బతీసిఒకరి న్యూఢిల్లీకు పోయినట్టు అమృత్‌సర్ నుంచి వార్త అందింది.

కార్పొరేషన్‌లోని కాంగ్రెసు సభ్యులతో [illegible] పి.సి.సి. అధ్యక్షుడు [illegible] మాట్లాడుతున్నారు.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్

వరసారావుపేట వద్దగల టి.ఇ.తరవనం అప్రోచ్ రోడ్ వద్ద తూర్పు మరియు పడమర వైపులో ప్రహారీగోడ నిర్మాణం పనికి ఎస్.టి సివిల్ విభాగం, విసిడబ్ల్యుడి, ఎంఇఎస్, మరియు రైల్వేలకు చెందిన అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన అయిదు రేటు టెండర్లు భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెలికామ్, సివిల్ డివిజన్, వెంకటేశ్వరపురం, విజయవాడ-520010 వారిచే కోరబడుతున్నవి.

అంగీకరించిన కాంట్రాక్టర్లు జాబితాలో నున్నట్లు విదర్శనం, ఐటిపని యిన్‌కం టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, భవనం పనులలో అనుభవం వున్నట్లు రుజువుకు సంబంధించిన ఇంజనీర్-ఇన్‌చార్జి నుండి పొందిన సంతృప్తికరమైన సర్టిఫికేటు దాఖలుపర్చినవారే టెండర్లు జారీ చేయబడును. అంచనా సొమ్ము రూ.32,060 దరావతు సొమ్ము రూ. 815 టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రూ. 26 టెండర్లు అమ్మబడు ఆఖరు తేది 17-4-86నాడు మ. 3 గం., టెండరు 18.4.86 నాడు మ. 3 గం.ల వరకు అందుకొనబడి, అదే రోజు మ. 3-30 గం.లకు తెరువబడును పని పూర్తి చేయుటకు కాలం 3 (మూడు) నెలలు మాత్రం.

davp 711 (9)86

జ్యోతిష్యము

మీ భవిష్యత్తు ఆగమ్య గోచరమా! ఆశాజనక జీవితానికి అస్ట్రాలజర్ - 13-155 R. C. నగర్, అనంతపురం.

సి. పి. డబ్లుడి. హైద్రాబాద్

ఈ క్రింది పనులకు సీలువేసిన అయిదుం రేటు టెండర్లు 26-4-86నాడు మ.3గం.ల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నం. 1, సి. పి. డబ్లుడి, నిర్మాణ్ భవన్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్-500001 వారిచే కోరబడుచున్నవి. 1) హైదరాబాద్ లోని మాయర్‌నగర్ వద్ద డివిసిఏసకు గల AICRP పకు పెరిఫెరల్ రోడ్ నిర్మాణం-ఎస్.హెచ్. అప్పోల్ట్ రోడ్ పర్యాటు అంచనా ఖరీదు రూ.4,61,516 (2) హైదరాబాద్ లోని SVPNPA వద్ద ఆదనంగా 20 నంబర్లు రెసిడెన్షియల్ క్వార్టర్ల నిర్మాణం-ఎస్.హెచ్. 1 నం. టైపు V. మరియు 2 నం. టైపు-II క్వార్టర్లు. అంచనాఖరీదు రు. 2,52,430 నిబంధనలు మరియు టెండరు ఫారములకు ఒక్కొక్కదానికి రూ. 100లు+ఎస్.టి. చెల్లించి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుపర్చి 23-4-86 నాటి వరకు ఏ పని రోజునైనా సా. 4 గం.ల వరకు పొందవచ్చును.

davp 635 (8) 86

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

సర్వోత్సవ ప్రయాణ ప్రాంగణం: ఎన్.టి.ఆర్. ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఏప్రిల్ 11:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ నికిందరాబాదు (ఏకెబి)లో నిర్మించిన బస్ స్టేషన్-స్వర్ణోత్సవ ప్రయాణ ప్రాంగణముకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు గుడబారం ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ రామారావు ప్రసంగిస్తూ, సామాన్య ప్రజానీకం బస్‌లలోనే ప్రయాణిస్తారని, అందువల్ల ఎన్ని సౌకర్యాలు కల్పిస్తే అంత సేవ చేసిన వారమవుతామని, కనుక సంస్థ మరెన్నో ఇలాంటి అభ్యుదయ కార్యక్రమాలు చేపట్టాలని సలహా ఇచ్చారు.

సప్తాహ ఊరిలో కూడుకుపోయిన రాష్ట్ర రోడ్ రవాణా సంస్థను లాభాల పథంలో పడిపిస్తున్నందుకు, అధికారులను, సిబ్బందిని ముఖ్యమంత్రి అభినందించారు.

అక్షయ ఉగాది సందర్భంగా రాష్ట్రంలోని అరు కోట్ల కుటుంబాలు నూతన సంవత్సరంలో ఆనందంతో తులతూగాలని ముఖ్యమంత్రి అంకాక్షిస్తూ రాష్ట్రప్రజలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గతంలో అనేక పునాదిరాళ్ళు పునాది రాళ్ళుగానే మిగిలిపోయాయని, అయితే తాను శంకుస్థాపన చేసిన ఈ బస్ స్టేషన్ రూపుదిద్దుకొని పలవంతమైనందుకు ముఖ్యమంత్రి ఆనందం వ్యక్తం చేశారు.

ఇంధనం పొదుపు చేయడంలోను ఇంధన వాడకంలో లక్ష్యాలను సాధించడంలోను గణనీయమైన కృషి చేసిన సంస్థ సిబ్బందికి ముఖ్యమంత్రి బహుమతులను అందజేశారు.

రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ తరపున ఒక డబుల్ డెక్కర్ బస్ నమూనా గల మెమెంటోను సంస్థ అధ్యక్షులు శ్రీ ఆరేటి కోటయ్య, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ.ఎన్. రామమోహనరావు ముఖ్యమంత్రికి బహూకరించారు.

సభకు అధ్యక్షత వహించిన రవాణా రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కె. జానారెడ్డి ప్రసంగిస్తూ, గత రెండేళ్ళ వరకు నష్టాలతో కూడుకుపోయిన రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ లాభాలను ఆర్జిస్తున్నందుకు సంతోషం వ్యక్తపరిచారు.

సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామమోహనరావు మాట్లాడుతూ, 1985-86 వ సంవత్సరానికి దేశంలో ఏ రవాణా సంస్థ ఆర్జించినంత ఎక్కువగా అనగా రు. 11 కోట్లుమైగా సంస్థ లాభాలను ఆర్జించిందని తెలిపారు.

ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలతో పాల్గొన్న కారణంగా ఈ బస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి సుమారు గంట ఆలస్యంగా వచ్చారు. వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి మరో కార్యక్రమంలో పాల్గొనవలసి ఉన్నందున ఈ సభను క్లుప్తంగా ముగిస్తాయని శ్రీ జానారెడ్డి ప్రకటించారు.

మంత్రులు శ్రీయుతులు ఎం.ఎస్.ఎన్. కోటేశ్వరరావు, ఎన్. ఇంద్రారెడ్డి రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అర్. సి. రంగారావు ప్రభృతులు వేదికపై ఆశీనులయ్యారు.

క్వారీల కౌలు: సన్నకారు రైతులకు ప్రాధాన్యత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 11

రాళ్ళ క్వారీలను లీజుకివ్వడానికి సంబంధించి విస్పష్టకాదు. సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇచ్చేందుకు రాష్ట్ర విస్న ఖనిజాల రాయితీల నిబంధనలను సవరించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు నేడు వెల్లడించారు.

విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ కోసం రిజర్వ్ చేసిన చున్నపురాళ్ళ ప్రాంతాలలో కూడా ఫ్యాక్టరీకి అవసరంలేని చోట్లలో పట్టాదారులకు, స్థానిక వడ్డెర్లకు లీజుకిచ్చే విధానాన్ని పరిశీలించాలని కూడా ముఖ్యమంత్రి ఆదేశించారు.

వ్యవసాయ పనులలోనూ, హైదరాబాద్, విశాఖపట్టణం వంటి ముఖ్య నగరాల చుట్టు పక్కల ఇసుకను వేలం వేసేందుకు టెండరులకు సవరించాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నట్లు ఒక పత్రికటనలో పేర్కొన్నారు. వ్యవసాయ పనుల శాఖకోసం రిజర్వ్ చేసిన రాళ్ళ క్వారీలను కూడా తమ ఉపాధికోసం పనిచేసుకొనే వారికి కేటాయించాలని ముఖ్యమంత్రి అన్నారు.

వేములవాడ ఆలయ సిబ్బంది సమ్మె

కరీంనగర్, ఏప్రిల్ 11

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరాలయ ఉద్యోగులు ఈ నెల 14 నుండి విరవధిక సమ్మె చేస్తున్నట్లు ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ దేవయ్య తెలిపారు.

పర్మనెంట్ ఉద్యోగులకు వర్తిస్తున్న సౌకర్యాలు ఏవీ తమకు అందటంలేదని, తమ సమస్యలు చాలాకాలంగా పరిష్కరించకపోవడం వల్లనే సమ్మె అనివార్యమైందని ఆయన తెలిపారు. 200 మంది ఉద్యోగులు ఈ ఆలయంలో ఉత్సవ సమయాలలోను, ఇతర దినాలలోనూ అన్నివేళలలో పనిచేస్తున్నారని, వారాంతపు శలవులుకాని, ప్రభుత్వ శలవులుకాని ఏవీ తమకు మంజూరు చేయటం లేదని ఆయన విమర్శించారు.

మార్చిమంది అన్నవరం దేవాలయ ఉద్యోగులు పెన్షన్ సౌకర్యం కూడా పొందుతుంటే తమకు కనీస సౌకర్యాలు కూడా కొరవడ్డాయని శ్రీ దేవయ్య అన్నారు. (కం)

సబ్సిడీబియ్యం ధర పెరగదు: ముఖ్యమంత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి
హైదరాబాదు, ఏప్రిల్ 11

కేంద్రప్రభుత్వం బియ్యంధర పెంచినప్పటికి రాష్ట్రప్రభుత్వం రెండు రూపాయల కిలో బియ్యం ధరను పెంచకుండా అదే ధరకు పేదలకు సబ్సిడీ చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు నేడు పునరుద్ఘాటించారు.

2 రూపాయల కిలో బియ్యం పథకాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాల వారు పొగడుతున్నారని వారుకూడా రేపు ఇదే దారి తొక్కుతారని, విశ్వాసపర వస్తువుల సంస్థ కోసం నికిందరాబాదులో నిర్మించిన భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన చెప్పారు.

పేద ప్రజలు దేశంలో ఎక్కడున్నా ఒకటేనని వారి పర్చిసెట్ పేదరికమని ఆయన అన్నారు. రాష్ట్రంలో 97 లక్షల మంది పేదలకు ఈ పథకం కింద బియ్యం వంపిణీ జరుగుతున్నందువల్ల బహిరంగ మార్కెట్‌లో పెరగడం లేదనే ది నిర్వివాదాంశమని ఆయన చెప్పారు.

పౌరసరాలశాఖ ప్రభుత్వానికి అయువుపట్టులాంటిదని ఆ శాఖ అంటే ఎంతో గౌరవం ఉన్నందువల్ల ఎవరికి అప్పగించకుండా తమ కిందే పెట్టుకున్నామని ఆయన తెలిపారు.

మారుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా చేసుకొని నడుచుకొనేందుకుగాను ప్రతి శాఖకు సంవత్సరంలో 15రోజుల పాటు పునశ్చరణ తరగతులు శిక్షణకోర్సు నమూనాలు, బహిరంగ పథకాలు బాయిదా పడ్డాయి. ఇవి ఎప్పుడు జరిగేది తర్వాత ప్రకటిస్తారు.

ఒరిస్సా కాంగ్రెస్-ఐ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వంలో ఎటువంటి మార్పులేదని శ్రీ అర్జున్‌సింగ్ స్పష్టం చేశారు.

ప్రజా సేవకు ఎన్టీఆర్ పునరంకితం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఏప్రిల్ 11

"అరుదైన మంచితెలుగుప్రజల సేవకు, ఆత్మగౌరవానికి తన పునరంకితమవుతున్నానని ఆక్షయనామ ఉగాది సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయం, రాష్ట్రసాంస్కృతిక వ్యవహారాలశాఖ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ఉత్సవంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు విన్న చెప్పారు.

వందమందికి పైగా రాష్ట్రానికి చెందిన సుప్రసిద్ధకవులు, రచయితలు, కళాకారులకు ముఖ్యమంత్రి పట్టుశాలువాలను కప్పి సగడు. ప్రశంసాపత్రాలతో ప్రభుత్వం గౌరవిస్తూ ఈ ఉత్సవంలో సత్కరించారు.

తెలుగుభాషకి, ప్రాచీనతాన్ని గడించిపెట్టిన కళాస్వష్టులను స్మరించుకుంటే రేపటి మనం భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఇదే లక్ష్యంతో ఏర్పాటుచేశామనిజాతీయ భావన, సాంస్కృతిక వికాసాన్ని సంస్కరించకోలేని ఏజాతికి కూడా మనుగడవుండదని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం ఉగాది క్షయ ఉగాదా లేక అక్షయ ఉగాదా అన్న వివాదాన్ని ప్రస్తావిస్తూ ప్రజా ప్రభుత్వపరంగా అక్షయ ఉగాదేఅంటూనని ప్రజలకు అక్షయమే జరగాలని కోరుకుంటూనని ఆయన చెప్పారు.

ఉత్సవాలకు సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీమతి ప్రతిభాభారతి అధ్యక్షత వహించారు. తెలుగువిశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ శ్రీ తూమాటి దోణప్ప స్వాగతం చెప్పారు. శ్రీ మల్లాది చంద్రశేఖరశాస్త్రి వందనాన్ని సమర్పించారు. (కం)

నేనెందుకు రాజీనామా ఇవ్వాలి?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

మధ్యప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఇచ్చిన తీర్పు దృష్ట్యా, కాంగ్రెస్-ఐ ఉపాధ్యక్ష పదవికి శ్రీ అర్జున్‌సింగ్ రాజీనామా చేయవలసినదని ఒక వంక వూహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఆయన వీటిని నిర్ద్వంద్వంగా ఖండించారు.

శ్రీ అర్జున్‌సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో నాటు సారా తయారు చేసి పరవరా చేసేందుకు ప్రభుత్వం ఏడుగురు కంట్రాక్టర్లకుమంజూరుచేసిన లైసెన్సును పాక్షికంగా రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది.

"అయితే నేనెందుకు రాజీనామా చేయాలి?" అని శ్రీ సింగ్ వ్యాఖ్యానించారు, ముఖ్యమంత్రిగా తాను నిర్వహించిన పదవీ బాధ్యతలను ఈ తీర్పు ప్రస్తావించలేదని, అందు వల్ల తాను రాజీనామా చేయాల్సిన పనిలేదని ఆయన అన్నారు.

కాని ఈ తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులలో ఒకరు చేసిన వ్యాఖ్యానాలు అసంబద్ధంగా ఉన్నాయనీ వాటిపాలకు విరుద్ధంగా ఉన్నాయనీ ఆయన పేర్కొన్నారు.

జబల్‌పూర్‌లో ఈ తీర్పు ఇచ్చిన దర్మాసనంలో జాతీయ ప్రధానన్యాయమూర్తి శ్రీ బి.సి. శర్మ, న్యాయమూర్తి శ్రీ బి.సి.ఎం. లాల్ ఉన్నారు.

అగ్నిప్రమాదంలో రు. 20 వేలు నష్టం

ఆలూరు, ఏప్రిల్ 11

మండల కేంద్రమైన హాలహర్వీలో ఈ నెల 6వ తేదీన జరిగిన ఆకస్మిక అగ్ని ప్రమాదంలో ఆదుగురిపేలు మూడు వామి దొడ్లుకాలిపోయి సు. 20 వేల అస్తినష్టం జరిగిందని మండలాధికారులు తెలిపారు. ప్రాణనష్టం జరుగలేదు.

ఆదోని నుండి అగ్నిమాపకదళంవారు వచ్చి మంటలను ఆదుపులోకి తెచ్చారు. సర్వం కోల్పోయిన అగ్ని బాధితులకు ప్రభుత్వం తగు సహాయం చేయాలని మండల కాంగ్రెస్ (ఐ) నాయకులు కోరారు. హాలహర్వి మండలంలో తరచు అగ్నిప్రమాదాలు జరుగు తున్నందున, యక్కడ అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. (కం)

కదిరిలో ఆర్యవైశ్య సామూహిక వివాహాలు

కదిరి, ఏప్రిల్ 11

కదిరి ఆర్యవైశ్యసామూహిక వివాహ సంస్థవారు మే 24 సామూహిక వివాహాలువిర్వహిస్తారు. వివాహాలు జరిపించుకొనదలచిన వారు మే 5 లోగా సంస్థ అధ్యక్షుడు శ్రీ రామారావుచంద్రయ్యశెట్టికి తెలపాలి, వివాహ ఖర్చులు సంస్థ భరిస్తుంది (కం)

పార్టీ కార్యక్రమాలు వాయిదా

"శాంతి సందేశం" పేరిట కర్నూలిత రాష్ట్రాల్లో కాంగ్రెస్-ఐ మమ్మరంగా తలపెట్టిన ప్రచార కార్యక్రమాలు బాయిదా పడ్డాయి. ఎ.ఐ.సి.సి. నాయకులు తీరిక లేకుండా ఉన్నందువల్ల ఈ నెల 15 న పాట్నాలో, 20న అహ్మదాబాదులో జరుపతలపెట్టిన కార్యక్రమాలు వాయిదా పడ్డాయి.

విద్యార్థుల డిబార్

ఆళ్ళగడ్డ, ఏప్రిల్ 11

యర్రగుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యిద్దరు, ఆళ్ళగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరుగురువిద్యార్థులను పరీక్షలో కాపీకొడుతు న్నందుకు డైయింగ్ స్క్వాడ్ డిబార్ చేసినట్లు తెలిసింది. (కం)

★ వాతావరణ కాలుష్యం నరాల నిస్త్రాణ

నరాల నిస్త్రాణ అంటే నరాలను బలహీనపరచే వ్యాధికి పార్కిన్‌సన్ వ్యాధి అంటారు. ఈ వ్యాధి వాతావరణ కాలుష్యంవల్ల వస్తుందని కెనడాలోని మానిటోబా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. కార్ల్ పెనస్కీ పరిశోధించి తేల్చారు.

ప్రాచీన గ్రీకు వైద్యశాస్త్ర పేర్లతో ఈరోగంగురించి తెలియదు. 1812లో పార్కిన్‌సన్ మొదటిసారిగా దీనిని తమ గుర్తించారు.

నూరేండ్ల వాతావరణ క్రితంనరకు కాలుష్యం అన్నదే లేదని. పారిశ్రామికీకరణం ఉధృతంగా జరిగిన తర్వాత ఇది ప్రారంభమైందని శ్రీ పెనస్కీ అంటారు.

ఇంగ్లాండులో 1700 సంవత్సరం చివరిభాగంలో బొగ్గు వేలాంవెర్రిగా వాడేవారు. పట్టణాలలో నల్లటి పొగ తమ్మి నల్లగా మారిపోయాయి. అప్పుడే పార్కిన్‌సన్ ఈ రోగాన్ని తమకొన్నారు.

సాధారణంగా ఈ రోగం వెయ్యి మందిలో ఏకక్కరికో వస్తుంది. 50 ఏండ్లుదాటినవారికి నూరులో ఒకవంతు ఈరోగం వెరిగే మూడన ఉంది.

ఇ. ఎస్. ఐ. సపోర్టింగ్ స్టాఫ్

హైదరాబాదు, ఏప్రిల్ 11

హైదరాబాద్ ప్రాంతీయ అసిస్టెంటు డైరెక్టరు (మెడికల్) కార్యాలయంలోని సపోర్టింగ్ స్టాఫ్ కూటమి తెలంగాణా జిల్లాలోని ఇ. ఎస్. ఐ. సంస్థలలో పని చేస్తున్న వారితో భర్తీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని రాష్ట్ర భీమా వైద్య (ఇ.ఎస్ ... ఎంప్లాయీస్ యూనియన్ కార్య ... తెలియజేశారు.

ఇదివరకు ఈ సంఘం వర్గీకరణకు తమ తృప్తిని అందజేసింది.

అఖిలభారత ... సంఘం, అఖిలభారత మైనారిటీల మహాసభ తరపున శ్రీ జలీల్‌పాషా నాయ... ధి వర్గం ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధిని ఢిల్లీలో కలిసికొంది.

భూసేకరణల చట్టంలోని సెక్షన్ 6 ముసాయిదా డిక్లరేషన్

భూసేకరణల చట్టము సెక్షను 6 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విధంగా తెలియజేస్తున్న దిగువ చెప్పబడిన 2-42 ఎకరముల కుప్పి భూమి పుట్టపర్తి మండలము కోట్లపల్లి గ్రామములో గల భూమి ప్రజోపయోగ కార్యాలకు అనగా కోట్లపల్లి గ్రామము మజరా ఇరగరాజుపల్లి బలహీనవర్గము (బి. సి. మరియు ఇ.బి.సి.) ఇండ్ల స్థలములకు భూములుగా వున్నవి మరియు అది చట్టము సెక్షను 3, 7 ల క్రింద పుట్టపర్తి మండల రెవెన్యూ అధికారి వియామకము జరిగింది. ఆయన పదడు చట్టము క్రింద కలెక్టరు విచారణ నిర్వహిస్తూ అదే చట్టము సెక్షను 17 లోని ఉపసెక్షను 1 క్రింద పదడు భూమి పేకరణకు అధికారము చేపట్టవలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌చే ఆదేశితులైనారు మరియు చట్టములోని సెక్షను (9) 1వ ప్రకారము ఈ నోటీసు ప్రకటింపబడిన 15 రోజుల తరువాత సదరుభూమిని స్వాధీనపరచు కోవలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఆదేశిస్తున్నారు. సదరు భూమికి సంబంధించిన ప్లాను పుట్టపర్తి మండల కార్యాలయములో వున్నది. ఆసక్తి వేళలో ఏవ్యక్తైనాపరే తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: అనంతపురం	గ్రామము: కోట్లపల్లి	మండలం: పుట్టపర్తి		
భూసేకరణ లేక పట్టా భూమి ఇనాంలేక పోరంబోకు సర్వేనెం. లేక ఎయిమాష్ నెం.	పట్టా నెం.	భూక్తదారుని పేరు	పేకరించ వలసిన స్థలమునకు సమీపముగా	సాగుభూమి లేక బంజరు
వల్లపు భూమి సర్వేనెం. 56-1	దేవనపల్లి నారాయణరెడ్డి	1. దేవనపల్లి నారాయణరెడ్డి 2. దేవనపల్లి రామకృష్ణారెడ్డి 3. దేవనపల్లి లక్ష్మమ్మ	2-42	సాగుభూమి

(సం) అశోక్‌కుమార్ టిగిడి,
జిల్లా కలెక్టర్.

భూసేకరణల చట్టములోని సెక్షన్ 4 (1) ముసాయిదా నోటిఫికేషన్

దిగువ షెడ్యూల్లులో చెప్పబడిన భూమి అనంతపురం జిల్లా పుట్టపర్తి మండలం, కోట్లపల్లి గ్రామంలో వున్నటువంటిది. ప్రజోపయోగము కార్యక్రమములకు అనగా కోట్లపల్లి మజరా ఇరగరాజుపల్లి గ్రామము బలహీన వర్గములకు (బి.సి. మరియు ఇ.బి.సి.) ఇండ్ల స్థలములకు కావలసిన భూములుగా వున్నందున 1923 భూసేకరణం సవరణ చట్టము మరియు 1976 వ సం.పు 22 వ సవరణ చట్టము క్రింద సవరింపబడ్డ 1894 భూసేకరణ 1 సెక్షను 4(1) ప్రకారము సంబంధితులందరికి నోటీసు ఇవ్వబడినది. మరియు ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఇందు నిమిత్తమై పుట్టపర్తి మండల రెవెన్యూ అధికారి అయిన నిర్వుందిని, పని వారిని సదరు చట్టము సెక్షను 4:2 లో చెప్పబడ్డ అధికారాలను వినియోగించుకో వలసినదిగా ఆదేశించారు.

ఈ కేసుయొక్క అవశ్యకతను గుర్తించుతూ ఆంధ్రప్రదేశ్ గవర్నరు సదరు చట్టము సెక్షనులోని ఉప సెక్షను (4) క్రింద షెడ్యూల్లులో విర్దేశించ బడిన, వ్యవసాగావున్న (బంజరు) 17లేదా సేద్యపు భూముల పేకరణకు చట్టము (5) లోని అంశాలు వర్తించవని నిర్దేశించారు.

షెడ్యూలు

జిల్లా: అనంతపురం	గ్రామము: కోట్లపల్లి	మండలం: పుట్టపర్తి		
భూమి వివరణ వల్లపుభూమి లేక పెట్టా భూమి ఇనాములేక పోరంబోకు సీరియల్ నెం. లేక ఎయిమాష్ నెం.	పట్టా నెం.	భూక్తదారుడి పట్టాదారు పేరు	పేకరించ వలసిన స్థలము సమీపముగా	సాగుభూమి లేక బంజరు
వల్లపు భూమి సర్వే నెం.56-1	1. దేవనపల్లి నారాయణరెడ్డి 2. దేవనపల్లి రామకృష్ణా రెడ్డి 3. దేవన పల్లి లక్ష్మమ్మ		2.42	సాగుభూమి

[సం] అశోక్‌కుమార్ టిగిడి,
కలెక్టరు.

అసిస్టెంట్ లేబర్ కమిషనర్ యిష్టానికి ఎసిబి. దాడి

హైదరాబాద్, ఏప్రిల్ 11:

అనంతపురం అసిస్టెంట్ కమిషనర్ అఫ్ లేబర్, అదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే సమాచారంతో ఏ.సి.బి. శోధన సమాచారం చేపట్టారు. అనంతపురం, నెలూరులలో ఆయనకి ఉన్న యిళ్ళపై దాడి జరిపారు.

దాడిలో ఆయనకి లక్షలు విలువైన రొక్కము రాని ఆస్తులు బయటపడగా, ఆయనని సస్పెండ్ చేయాలని ప్రభుత్వానికి తెలియచేశారు.

బాలానగర్‌లో ఎస్.ఎస్.సి. పరీక్షా కేంద్రం మార్పు

అనివార్య కారణాలవల్ల బాలానగర్‌లోని ఎస్.ఎస్.సి. పరీక్ష కేంద్రం హెచ్.ఎ.ఎల్ హైస్కూలునుండి అక్కడే ఐ.డి.పి.ఎల్. హైస్కూల్‌కి మార్చినట్లు ప్రభుత్వ పరీక్షల కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కేంద్ర కొత్త సీలింగ్‌తో పరీక్షకు సిద్ధమవుతున్న ప్రయివేటు విద్యార్థులకు ఉద్దేశించబడింది.

హెచ్.ఎ.ఎల్ హైస్కూలుకి కేటాయించిన విద్యార్థులందరు ఐ.డి.పి.ఎల్ హైస్కూలు హెడ్‌మాస్టర్‌ను వెంటనే కలుసుకొనివిషయాన్ని పొందవలసిందిగా వారి ప్రకటనలో ఉంది. పరీక్ష 16వ తేదీ ఉదయం 8-30 నుండి 11వరకు జరుగుతుంది.

కావలెను

హైదరాబాదు - సికిందరాబాదు జంటనగరాలలో ముఖ్యమైన సెంటర్ల వద్ద ఆంధ్రపత్రిక ప్రచురణలు అమ్మకము చేయుటకు సేల్సు బాయిస్ (Sales Boys) కావలెను. ఆసక్తి గలవారు మేనేజరును స్వయముగా సంప్రదించగలరు.

మేనేజరు
ఆంధ్రపత్రిక

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ లిమిటెడ్, అనంతపురం జిల్లా

రెవెన్యు నెం. 142/86 (బ) తేది: 7-4-86.

టెండరు నోటీసు

ఆహార ధాన్యములను (బియ్యము మరియు గోధుమలు) ప్రభుత్వ సమ క్రింద పనిచేసిన వస్తువులను 1986-87 వ సం (అనగా 1-4-1986 నుండి 31-3-1987 వరకు) క్రింద మండల స్టాకిస్టు కేంద్రము నుండి మండలములోని అన్నిగ్రామ ధాన్యపు డిపోలకు రవాణా చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడ

1) తరపకొండ 2) తలదూడు 3) శెట్లూడు 4) కడేపల్లు 5 హాళ 6) పుట్టపర్తి 7) పరిగి 8) గోరంట్ల 9) చిలమత్తూరు 10 శర 11) ముదిగుబ్బ 12) ఓ.డి. చెరువు 13) నల్లచెరువు 14) గా 15) తనకల్లు.

ప్రతి టెండరుతోబాటు, రూ. 5,000/-(బదు వేల రూపాయలు యం. డి. (ఎర్‌నెస్టు మనీ డిపాజిట్టు) వైస్ చైర్మన్ మరియు మే డైరెక్టర్, ఏ.పి.యస్.ఇ.సి. లిమిటెడ్, హైదరాబాద్‌వారి పేరుతో జాతీయం చేయబడిన ఏ బ్యాంకు ద్వారానైనా తీసుకొన్న డిమాండు రూపములో చెల్లింపవలెను. చెక్కులను జతచేసి పంపిన టెండర్లు తిరస్కరించబడును, సహకార సంస్థలుకూడా ఇ.యండి. బ్యాంకు డ్రాఫ్టుద్వారా వారి టెండర్లకు జతపరచవలెను, ఆమోదింపబడిన టెండరుదారుని ఇ.యండి. మరియు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తమునకు జమకట్టుకొనబడును. దీనికి బ్యాంకు గ్యారంటీ కూడా ఇవ్వవలెను.

టెండరు ఫారము నియమ నిబంధనలు మరియు అగ్రిమెంటు ఫారము (అని కదిరి కొండనని) షెడ్యూలు/జాతీయం చేయబడిన ఏ బ్యాంకు నుండి వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టరు, ఏ.పి.యస్.ఇ.సి. లిమిటెడ్ హైదరాబాదు వారి పేర్న హైదరాబాదులో చెల్లింపబడునట్లు రూ. 20 (ఇరవై రూపాయలు) డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించి జిల్లా పౌరసరఫరా అధికారి మరియు పదవి రీత్యా జిల్లా మేనేజరు, ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ లిమిటెడ్, అనంతపురం వారి సంతకి కార్యాలయపు పనివేళలో పొందవచ్చును.

టెండరు ఫారము, నియమ నిబంధనలు మరియు అగ్రిమెంటు ఫారము 22-4-86 నాయంత్రము 5-30 గంటల వరకు 22-4-86 వ తేది ప్రభుత్వ సెలవు దినముగా వున్నప్పటికిని ఇవ్వబడును.

పేరువేసిన టెండర్లు వ్యక్తిగతముగా జిల్లా పౌరసరఫరా అధికారి మరియు పదవిరీత్యా జిల్లా మేనేజరు, ఎ. పి. యస్. ఇ. సి. లిమిటెడ్ అనంతపురం కార్యాలయములో 23-4-86 సాయంత్రము 3 గంటల వరకు దాఖలు చేసినవచ్చును. ఒకవేళ 23-4-86 ప్రభుత్వ సెలవుదినముగా ప్రకటించిన యెడల తదుపరి కార్యాలయము పనిచేయు దినమున సాయంకాలము 3 గంటల వరకు దాఖలు చేసుకొనవచ్చును.

టెండర్లు అనంతపురం జిల్లా సంయుక్త కలెక్టరు మరియు పదవిరీత్యా ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ఏ.పి యస్. ఇ. సి. లిమిటెడ్ వారి కార్యాలయములో 23-4-86 వ తేది సాయంకాలము 5 గంటలకు తెరువబడును. 23-4-86 వ తేది ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించబడినయెడల పనిచేయు దినమున సాయంత్రము 5 గంటలకు టెండర్లు తెరువబడును.

వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టరు ఏ. పి. యస్. ఇ. సి. లిమిటెడ్, హైదరాబాదువారు ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను కారణము చూపకనే రద్దు చేయుటకు హక్కుకలదు ప్రత్యేకించబడియున్నవి. వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టరు ఏ. పి. యస్. ఇ. సి. లిమిటెడ్ హైదరాబాదు వారి నిర్ణయమే తుది నిర్ణయము మరియు సదరు నిర్ణయం టెండరుదారుల్లు బద్ధులు.

[సం] వి. దయాకరరావు
సంయుక్త కలెక్టరు
మరియు
పదవిరీత్యా ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ లిమిటెడ్
అనంతపురం జిల్లా

రేగోడు మండల అధికారిపై చర్యకు తెలుగు యువత వినతి

తొగిపేట, ఏప్రిల్ 11: మెదక్ జిల్లా రేగోడు మండలంలోని జగిత్యాల గ్రామంలో కల రెండు పెద్ద చింత చెట్లను కొట్టుకోవటానికి అనుమతినిచ్చిన మండలాధికారి శ్రీ భాస్కరయ్య పై తర్వ తీసుకోవాలని మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శ్రీ మోతీరాం ఒక పత్రికటనలో కోరారు. ఈ చింతచెట్లు ప్రభుత్వ భూమిలో వున్నాయి.

సర్వేనంబర్ 114 లోని చింత చెట్లను కొండడు, కొడుతూంటే తాము పిర్యాదు చేశామని, మండలాధికారి విలేజ్ అసిస్టెంట్ చేత పంచనామా జరిపించారని కాని యాధా ప్రకారం చెట్లను కొట్టివేస్తున్నారని అయన తెలిపారు.

తిరిగి మండలాధికారికి తెలుపగా "ఆ భూమి ప్రభుత్వానిదేనని అప్పుడు తర్వ తీసుకుంటాం" అన్నారని శ్రీ మోతీరాం ఆరోపించారు. మండలాధికారి పైఅధికారి ముఖ్యమంత్రికి, కలెక్టర్‌కు, అటవీ అధికారులకు పిర్యాదుచేసినట్లు అయన తెలిపారు.

శ్రీ భాస్కరయ్యను యీ విషయం అడుగగా ఆ భూమి ప్రభుత్వానిదా కాదా అనే విషయాన్ని నిర్ధారించటానికి సర్వే జరిపించమని సర్వే అధికారులకు వ్రాసినట్లు తెలిపారు. (కం)

సక్సెస్ స్టడీ సెంటరుకు కార్మిక, ఉపాధిమంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి ప్రారంభం చేసిన దృశ్యం. సెక్రటరీ శ్రీ యస్. యన్. కె. రెడ్డి, శ్రీకృష్ణారెడ్డి, సంస్థ ప్రిన్సిపాలు శ్రీమతి ఫారో ఫోటోలోఉన్నారు.

"సక్సెస్ స్టడీ సెంటర్" - ప్రొఫెసర్ల సేవాభావం

హైదరాబాద్, ఏప్రిల్ 11

ఉస్మానియా, వ్యవసాయ విశ్వ విద్యాలయ ప్రొఫెసర్లు ఫలితాలు కోరుతున్న విద్యార్థులకోసం "సక్సెస్ స్టడీ సెంటర్"ను స్థాపించారు. ఈ సంస్థ ఎం.టి.టి.ఎస్. ఇంజనీరింగ్, వ్యవసాయాది కోర్సులను ఎంట్రెన్స్ పరీక్షలకు నూతన బోధనా పద్ధతులతో విద్యార్థులకు శిక్షణ ఇస్తాడు.

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీఇంద్రారెడ్డి ఈ సంస్థను శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో ప్రారంభిస్తూ, సేవాదృష్టితో ఒక్కరైన వివిధ విద్యా రంగాలలోని ప్రొఫెసర్ల అద్యుదయ భావాలను అభినందించారు. ఉన్నత విద్యా విలువలతోపాటు, విద్యార్థులలో మానవతా విలువలను కూడా ప్రకోపింపజేయాలని కోరారు. ఈ సంస్థకు ప్రభుత్వ అండదండలుంటాయని హామీ యిస్తూ వ్యాపార దృష్టితో ఏర్పడిన విద్యా సంస్థలను అధిగమించాలని విద్యార్థులకు సూచించారు.

తొలుత ఈ సంస్థ ప్రిన్సిపాల్, వనితా మహా విశ్వవిద్యాలయ మాజీ ప్రిన్సిపాల్ శ్రీమతి ఫారో మాట్లాడుతూ వ్యాపార దృష్టితో కాకుండా విద్యా ప్రమాణాలను వృద్ధిచేయాలని సంకల్పించి, వివిధ విద్యా రంగాలలోని పలువురు విశిష్టులైన ప్రొఫెసర్లను సమీకరించి యీ సంస్థను స్థాపించామని చెప్పారు.

సంస్థ కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. కె. రెడ్డి వందన సమర్పణచేశారు.

కాకతీయ టిక్కెట్లకు రెండో కౌంటర్ కావాలి

వరంగల్, ఏప్రిల్ 11:

వరంగల్‌నుంచి హైదరాబాద్‌కుఉదయం బయలుదేరే కాకతీయ ఫాస్ట్‌ప్యాసింజర్‌లో ప్రయాణం చేయడానికి టిక్కెట్లు తీసుకోవడంకంటె పద్మవ్యూహం నుండిబయట పడటంలా శేలక.

ప్రతిరోజు కాకతీయ ఫాస్టు ప్యాసింజర్‌లో సుమారు 600 మంది ప్రయాణిస్తుంటారు. కాని టిక్కెట్ తీసుకోవడానికి వీరందరికి ఒకేఒక కౌంటర్‌వుంది. స్త్రీలకు పురుషులకు కలిపిఒకేఒక కౌంటర్ వుండటంతో జేబుదొంగలకు, రోమియోలకు చేతినిండా పనివుంటుంది. వెళ్లవాడు జామకనుక పోలీసులు ఎవరూరాలేదు. గతంలో కాకతీయ ఎక్స్‌ప్రెస్‌గావున్నప్పుడు ఒకరోజు ముందుగా టిక్కెట్లు యిచ్చేవారు. అప్పుడు కొంతలోపులాట తగ్గింది. కాని ఎందువల్లనో సంవత్సరం క్రితం ఈ రిజర్వేషన్ సౌకర్యాన్ని అధికారులు తీసివేశారు. ఇంతరద్దిగా వున్న స్థానిక రైల్వే అధికారులు రెండవ కౌంటరును ఏర్పాటుచేయలేదు. ఆ ఒక్క కౌంటరులోనైనా గంటముందు నుంచి మాత్రమే టిక్కెట్లు ఇవ్వడం ప్రారంభిస్తారు.

5వ తేదీ ఉదయం జరిగిన త్రొక్కిసలాటలో ముగ్గురువ్యక్తులు స్వల్పంగాగాయపడ్డారు. రైలు కదలడానికి సిద్ధంగా వుందని ప్రకటనచేస్తున్నా టిక్కెట్ దొరకలేదన్న కోపంతో కొందరు ప్రయాణీకులు కౌంటర్‌కున్న అద్దాలను పగులకొట్టారు.

ఇంత జరుగుతున్నా ప్రత్యక్షమవ్వని రైల్వేపోలీసులుమాత్రంరాలేదుఅప్రత్యక్షమే ఒక టి.టి. సికింద్రాబాద్‌కు టిక్కెట్ కావాలా అయితే రు. 15 యివ్వండి" అంటూ తీసుకొని రశీదుయివ్వడం ప్రారంభించాడు. "కౌంటర్లో టిక్కెట్లు దొరకక ప్రయాణీకులు ఘర్షణపడే మీరు యిక్కడ టిక్కెట్లు బ్లాక్ చేస్తున్నారా" అనిప్రయాణీకులు కొందరు అతనిపై విరుచుకుపడటం "ఈ దబ్బేమైనా నా జేబులోకి వస్తుందా"అని అతడు సమాధానమివ్వటం కనిపించింది.

ప్రయాణీకుల యిబ్బందులను గుర్తించి ఇదివరకటివలెనే ఒకరోజు ముందుగా కాకతీయ ఫాస్టుప్యాసింజర్‌కు టిక్కెట్లు యివ్వాలని, లేదా ఆప్రెములో రెండో కౌంటర్‌ను తెరవాలని ప్రయాణీకులు దక్షిణమధ్య రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. (వి)

నిరుద్యోగ భృతి కోసం విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11

మనరాష్ట్రంలో ముఖ్యంగా మహబూబ్‌నగర్‌జిల్లాలో నిరుద్యోగ సమస్య తీవ్రతరంగా వున్నందున ప్రభుత్వ కాలంలోవున్న కాలేజీలు వెంటనే భర్తీ చేయాలని, యితర రాష్ట్రాలలోవలెనే నిరుద్యోగ భృతియివ్వాలని జిల్లా నిరుద్యోగులు ఒక పత్రికటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ ప్రదేశాలన్ని మరింత ప్రయోజనకరంగా విస్తరించి, రు. 25 వేలనుండి రు 50 వేలకు పరిమితిని పెంచాలని, సబ్సిడీకూడా హెచ్చించాలని వారు కోరారు. వ్యవసాయ, గ్రామీణ పరిశ్రమల స్థాపనకు నిరుద్యోగ యువకులకు ఎటువంటి సెక్యూరిటీలు అవసరం లేకుండానే రుణాలు యివ్వాలని కూడా వీరు కోరుతున్నారు. సంవత్సరానికి రు 10 వేల ఆదాయంలోపుగా వున్న కుటుంబాలలోని నిరుద్యోగులకు ఉద్యోగాలలో 5 శాతం రిజర్వేషన్ యివ్వాలని వీరు విజ్ఞప్తి చేశారు.

మొగిలిగిద్ద కానిస్టేబుల్‌ను తొలగించండి

షాద్‌నగర్, ఏప్రిల్ 11

మొగిలిగిద్ద గ్రామంలోని పనకదుకాణదారుడు కాదుపలేకుండా నియ్యం పంకదార యివ్వలేదనే కోపంతో పరిప్ అనే పోలీసు లాఠీతో కొట్టినట్లు మొగిలిగిద్ద ప్రొటెక్షన్ కమిటీ సభ్యుడు శ్రీ శశిధర్ తెలిపారు.

జామ, గ్రామ సర్పంచ్ యీ విషయాన్ని పరిప్‌ను ప్రశ్నించగా అతడు నాపై కక్షిన మాటలు మాట్లాడాడని వాడు స్థానిక ఎస్.ఐ.కి, విన్నవించాడు. అయితే ఎస్.ఐ. తగిన తర్వ తీసుకోలేదని, పరిప్ గతంలో ఒక హరిజన యువకుని కొట్టగా అతడిచేతి విరిగిందని, అప్పుడుకూడా ఎస్.ఐ. తగిన తర్వ తీసుకోలేదని శ్రీ శశిధర్ విమర్శించారు.

కానిస్టేబుల్ దౌర్జన్యానికి నిరసనగా సర్పంచ్, యువకులు 2, 3 శేధీలలో బంద్ నిర్వహించారు. పరిప్‌ను సస్పెండ్ చేయాలని వారు అధికారులను కోరారు. (కం)

తీహార్ జైల్లో శోభరాజ్ అజ్ఞలు పాటించలేదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:

అంతర్జాతీయ నేరస్తుడు చార్లెస్ శోభరాజ్ ఆజ్ఞమేరకు తీహార్ సెంట్రల్‌జైలు అధికారులలో ఎవరికీ జరిమానా విధించలేదు, బదిలీ చేయలేదు. హోంశాఖ సహాయ మంత్రి రామ్‌నివాస్ మీర్దా లోక్‌సభలో ఈ విషయం చెప్పాడు.



ప్రముఖ ఇంద్రజాలికుడు శ్రీ డి. మోహన్‌రావు ఇటీవల త్యాగరాజ గానసభ హాలులో రాష్ట్ర మ్యాజిక్ సర్కిల్‌వారి ఆధ్వర్యంలో ఇచ్చిన ప్రదర్శనలో ఒక దృశ్యం.

శూన్యంనుండి శివలింగం; విభూతి!

మోహనరావు సరికొత్త ఇంద్రజాల ప్రదర్శన

హైదరాబాద్, ఏప్రిల్ 11

రాష్ట్రమ్యాజిక్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో ప్రముఖ ఇంద్రజాలికుడు శ్రీ డి. మోహనరావు, ఇటీవల త్యాగరాయగాన సభలో ప్రదర్శన ఇచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం మ్యాజిక్ సర్కిల్‌కు సహకారాన్ని అందించింది శ్రీ మోహనరావు మాట్లాడుతూ, శ్రీ డి. మోహనరావు ఇటీవల సరికొత్త ఐటమ్స్‌లు కొన్నింటిని ప్రదర్శించారు. [illegible] నుండి పిట్టలను [illegible] వదిలిపెట్టడం-అంటె వందలకొద్ది పావురాలను పరిపడే విధాన సృష్టించారు. శూన్యం నుండి శివలింగాన్ని తియ్యడం ఈ ప్రదర్శనలు ఇంతవరకూ ఆంధ్రప్రదేశ్‌లో ఎ ఇంద్రజాలికుడు చేయలేదు.

మరో ఐటమ్ హోమం. హోమంలో నెయ్యివేస్తూ (మంటలేకుండా) ఉంటాడు. [illegible] తడవాత మంత్రాలు [illegible] సడన్‌గా అహో మంటలు వస్తాయి. (ఈ ఐటమ్‌యొక్క రహస్యం చెప్పాడు-పొటాషియమ్ పార్మాంగనేట్‌ను పేపరోపెట్టి మడిచిఉంచి. దానిపైన నెయ్యికిందులు గ్రీజరైస్ వేస్తే దాటు మంటలు వస్తాయని చెప్పాడు.

ఇక చెంబులోంచి తియ్యం [illegible] దానిలో తల్తిపెట్టిన తడవాత అచెంబును పైకి లేవడం (అంటే తియ్యంలోగుచ్చిన [illegible] పట్టుకుంటే-చెంబుపైకి లేవడం) ఇటువంటి కొత్త ఫీట్స్ ఎన్నో చక్కగా ప్రదర్శించాడు.



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad 29 [illegible] Phones: 236092, 235847.

ఆర్. సి. ఎస్. 1/1434/83 తేది. 24-7-86.

భూసేకరణల చట్టములోని సెక్షన్ 6 ముసాయిదా డిక్లరేషన్

భూసేకరణల చట్టము సెక్షన్ 6 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విధంగా తెలియజేస్తున్న దిగువ చెప్పబడిన పట్టూరు మండలము నందు కడవకల్లు మజరా పండితపురంలో గల భూమి ప్రజోపయోగ కార్యాలకు అనగా పేదలకు ఇండ్ల పట్టాలకు భూములుగా వున్నవి. మరియు అదే చట్టము సెక్షను 3, 7ల క్రింద పట్టూరు మండల రెవిన్యూ ఆఫీసరును నియామకము జరిగింది. అయన పదడు చట్టము క్రింద కలెక్టరు విధులను నిర్వహిస్తూ అదే చట్టము సెక్షను 17 లోని ఉపసెక్షను 1 క్రింది సదరు భూమి సేకరణకు అధికారము చేపట్టవలసిందిగా ఆంధ్రప్రదేశ్ గవర్నరుచే ఆదేశితులయినారు మరియు చట్టములోని సెక్షను (9) 1 వ ప్రకారం ఈ నోటీసు ప్రకటింపబడిన 15 రోజుల తరువాత సదరు భూమిని స్వాధీనపరచుకోవలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఆదేశిస్తున్నాడు. సదరు భూమికి సంబంధించిన ప్లాను మండల రెవిన్యూ ఆఫీసరు నందు పట్టూరు కార్యాలయములో వున్నది. ఆసక్తుల వేళలో ఎవ్వరైనా పరిశీలి చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : అనంతపురం	గ్రామము: కడవకల్లు		మండలం: పుట్లూరు	
భూసేకరణ పల్లపుభూమి లేక మెట్ట భూమి ఇనాము లేక పోరాంబోకు సీరియల్ నెం. లేక సయ్యూమాన్ నెం.	పట్టాసంఖ్య పట్టాదారుని పేరు	భుక్తదారుని పేరు	సేకరించ వలసిన స్థలమునకు సుమారుగా హద్దులు	సాగుభూమి లేక బంజరు విస్తీర్ణము
ఎస్ఎస్ సర్వే నం. 213/బి2	కీర్తిశేషులైన సంతు చిన్న రంగయ్య	గోపాలకృష్ణమూర్తి	4.00 ఎకరములు	బంజరు

(సం) అశోక్ కుమార్ టిగిడి,
జిల్లా కలెక్టరు.

బాలలకు "బాలరంజని" తప్పక చదవండి
మాసపత్రిక

భూసేకరణల చట్టములోని సెక్షన్ 4(1) ముసాయిదా నోటిఫికేషన్

దిగువ షెడ్యూల్లులో చెప్పబడిన భూమి అనంతపురం జిల్లా పుట్టపర్తి మండలము, కోట్లపల్లి జాలూరా గ్రామములో వున్నటువంటిది. ప్రజోపయోగము కార్యక్రమములకు అనగా కోట్లపల్లి మజరా మార్గపల్లి గ్రామము పెద్యూల్లు కులముల వారికి ఇండ్ల స్థలములకు భూములుగా వున్నందున 1923 భూసేకరణల సవరణ చట్టము మరియు 1976 వ సంవ 22 వ సవరణ చట్టము క్రింద సవరింప బడ్డ 1894 భూసేకరణ 1 సెక్షను 4 (1) ప్రకారము సంబంధితులందరికి నోటీసు ఇవ్వబడినది మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నరు యందు నిమిత్తమై పుట్టపర్తి మండల రెవెన్యూ అధికారి ఆయన నిల్చుండిని, వనివారిని సదరు చట్టము సెక్షను 4(2 లో చెప్పబడ్డ అధికారులను వినియోగించుకో వలసిందిగా ఆదేశించారు.

ఈ నోటీసుయొక్క ఆవశ్యకతను గుర్తించుటకు ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు సదరు చట్టము సెక్షనులోని ఉపసెక్షను(4) క్రింద షెడ్యూల్లులో నిర్దేశించబడిన, వ్యవసాయానికి వున్న (బంజరు) 17 లేదా నేడ్యపు భూముల సేకరణకు చట్టము (5) లోని అంశాలు వర్తించవని నిర్దేశించారు.

షెడ్యూలు

జిల్లా : అనంతపురం	గ్రామము : కోట్లపల్లి		మండలం : పుట్టపర్తి	
భూమి వివరణ పల్లపు భూమి లేక మెట్ట భూమి ఇనాము లేక పోరాంబోకు సీరియల్ నం. లేక సయ్యూమాన్ నెం.	పట్టా నెం. భుక్తదారుడి పట్టాదారు పేరు		సేకరించవలసిన స్థలము కుమారుగా	సాగుభూమి లేక బంజరు
పల్లపు భూమి సర్వే నెం. 380-2సి/2	దేవిరెడ్డిగారి వెంకట లక్ష్మమ్మ భర్త నారాయణప్ప		1-32	సాగుభూమి

[సం] అశోక్ కుమార్ టిగిడి,
కలెక్టరు.

భూసేకరణల చట్టములోని సెక్షన్ 6 ముసాయిదా డిక్లరేషన్

భూసేకరణల చట్టము సెక్షను 6 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విధంగా తెలియజేస్తున్న దిగువ చెప్పబడిన 1-32 ఎకరముల కుష్కి భూమి పుట్టపర్తి మండలము కోట్లపల్లి గ్రామములో గల భూమి ప్రజోపయోగ కార్యాలకు అనగా కోట్లపల్లి మజరా మార్గపల్లి పెద్యూల్లు కులమువారి యిండ్ల స్థలములకు గాను భూములుగా వున్నవి అదే సెక్షన్ క్రింద పుట్టపర్తి మండల రెవిన్యూ అధికారి నియామకము జరిగింది. అయన సదరు చట్టం క్రింద కలెక్టరు విధులను నిర్వహిస్తూ అదే చట్టము సెక్షను 17 లోని ఉప సెక్షను 1 క్రింద సదరు భూమి సేకరణకు అధికారము చేపట్టవలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నరుచే ఆదేశితులైనారు మరియు చట్టము లోని సెక్షను (9) 1 వ ప్రకారము ఈ నోటీసు ప్రకటింపబడిన 15 రోజుల తరువాత సదరు భూమిని స్వాధీన పరచుకోవలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఆదేశిస్తున్నారు. సదరు భూమికి సంబంధించిన ప్లాను పుట్టపర్తి మండల కార్యాలయములో వున్నది. ఆసక్తుల వేళలో ఎవ్వరైనా పరిశీలి చేసుకొనవచ్చును.

పెద్యూలు

జిల్లా : అనంతపురం	గ్రామము : కోట్లపల్లి		మండలము : పుట్టపర్తి	
భూసేకరణ పల్లపుభూమి లేక మెట్ట భూమి ఇనాము లేక పోరాంబోకు పరే నెం. లేక సయ్యూమాన్ నెం.	పట్టా నెం. పట్టాదారుని పేరు	భుక్తదారుని పేరు	సేకరించవలసిన స్థలము సుమారుగా	సాగుభూమి లేక బంజరు
పల్లపు భూమి సర్వే నెం. 380-2సి/2	దేవిరెడ్డిగారి వెంకటలక్ష్మమ్మ వెంకటలక్ష్మమ్మ భర్త నారాయణప్ప		1-32	సాగుభూమి

[సం.] అశోక్ కుమార్ టిగిడి,
జిల్లా కలెక్టరు.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ జయ నామ సం. చైత్రమాస శు. తదియ: శనివారం

1986 వ సం. ఏప్రిల్ 12: శనివారం. శు. తదియ: సా. 5-54. కృత్తిక: రె 4-47 వర్జ్యం: వ. 3-16 మొదలు 5.04 వరకు.

1986వ సం. ఏప్రిల్ 13: ఆదివారం. శు. చవితి: రా. 8-28 రోహిణి: పూర్తి. వర్జ్యం: రా. 10-50 మొదలు 12.38 వరకు.

శ్రీ క్షయనామ సం చైత్రమాస శు తదియ: 12-4-1986 శనివారం

పేచీలని తప్పించే నిర్ణయం

న్యాయస్థానాలూ, శాసన సభలూ అన్ని విధాలుగానూ దుర్బలమర్మలకి అతీతంగాఉండాలని అంగీకరించనివారు ఎందరో ఉండరు. ఏ సమాజంలో నయినా కొన్ని నైతిక విలువలకి గుర్తింపు ఉంటుంది. చట్టాలు ఈ విలువలకి తగినట్లు ఉంటాయి. కాలాన్ని అనుసరించి వచ్చే మార్పులనిబట్టి కొన్ని చట్టాలు నామమాత్రంగానే కొనసాగుతూ ఉండవచ్చు. ఆధునిక రాజకీయ వ్యవస్థలలో ప్రధానమయినదిగా పరిగణించబడుతున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభలకి ఎన్నుకొనబడేవారు సముచితంగా ఉండే శాసనాలని రూపొందించి చట్టాలలో అవసరమయిన మార్పులు తీసుకురావచ్చు. చట్టాలు ఎంత స్పష్టంగా ఉన్నట్లు తోచినా ఆచరణలోకి వచ్చేప్పటికి వాటి అర్థం విషయమయి అభిప్రాయ భేదాలు రావడంలో వింత లేదు. ఇటువంటి అభిప్రాయభేదాలు వచ్చినప్పుడు న్యాయస్థానాలు వాటిని సర్దటానికి ఉపయోగపడగలవు. శాసన సభ ముఖ్యమా, న్యాయస్థానం ముఖ్యమా అన్న ప్రశ్నకి సమాధానం చెప్పటం కష్టం, అది అంత ముఖ్యమయిన ప్రశ్న కూడా కాదు.

ఇటీవలే తమిళనాడు శాసనసభ సభాపతి ఒక హైకోర్టు తీర్పు చెల్లదని ప్రకటించారు. ఒక దొంగసంతకం లేదా ఫోర్జరీ కేసులో చిక్కుకున్నవారిని హైకోర్టువారు నేరం చేసినవారని తీర్మానించగా, సభాపతి శ్రీ పాండ్యన్ ఈ తీర్పు చెల్లదన్నారు. ప్రజా వ్యవస్థలు అనతగిన శాసనసభ, న్యాయస్థానాల మధ్య ఘర్షణ ఏర్పడటం మంచిది కాదని ఎవరు అనుకున్నప్పటికి తప్పొప్పుల నిర్ణయం చెయ్యటానికి ఎందరో సందేహించటం సహజం. అదృష్టవశాత్తు సభాపతి శ్రీ పాండ్యన్ తామే తమ తీర్పుని గురించి తిరిగి ఆలోచించి హైకోర్టు తీర్పు చెల్లదన్న తమ తీర్పుని ఉపసంహరించుకున్నారు. శాసన సభదే పయి చయ్యి అయినప్పటికీ, శాసన సభ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేనప్పటికీ శాసన సభకీ, న్యాయస్థానానికీ మధ్య ఘర్షణలు రావటం ప్రజా శ్రేయస్సుకి భంగం కలిగించవచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యం అనే శాసన సభ్యుడు ఒకరు అన్నారు. శ్రీ పాండ్యన్ నిర్ణయం అందరికీ సంతృప్తికరంగా ఉన్నట్లే తోస్తుంది.

వచ్చే మార్గం ఐకమత్యం

జాతీయ సమయిక్య మండలి కొత్త ఢిల్లీలో సమావేశం అయి మూడు ముఖ్యమయిన అంశాలు కల ఉపయాన్ని అనుసరించి దౌర్జన్యవాదాన్ని ప్రతిఘటించాలని అన్నారు.

ప్రార్థనా మందిరాలలో దౌర్జన్యవాదులు లేకుండా ఉండేట్లు చూడటం, సరిహద్దులని గట్టిగా మూసి వెయ్యటం, దౌజన్యాలు చేసేవారిని దండించటం - ఇవే వారు నొక్కిచెప్పిన మూడు అంశాలు. ఈ అంశాలని ఆమోదించనివారు ఎందరో ఉండరు. కాని ఉన్నత పదవులలో ఉన్నవారు పిల్లికి గంటకట్టే ఎలుకల పరిస్థితిలో ఉన్నారనిపిస్తుంది.

మసీదులలో కాని, దేవాలయాలలో కాని దౌర్జన్యవాదులు స్థావరాలు ఏర్పాటు చేసుకుంటే అధికారులు ఊరుకుంటారా? గురుద్వారాలు మాత్రం వేరా? శ్రీమతి ఇందిరా గాంధీ "ఆపరేషన్ బ్లూ స్టార్" పేర చేయించిన దాడి వంటిది ఇంకెవరయినా చేస్తే మాత్రం తప్పు కాకుండా ఉంటుందా?

పంజాబులోకి పాకిస్తాన్ నుంచి దుండగులు వస్తున్నారని అందరూ అంటున్నారు. అయితే, అమృత్‌సర్‌లోని స్వర్ణ మందిరం ద్వారాలనే మూసివెయ్యలేనివారు దేశం సరిహద్దులని ముయ్యగలరా?

కె. శే. జర్నయిల్ సింగ్ భింద్రాన్ వాలెని కాంగ్రెసు-ఐ వారు నెత్తికి ఎక్కించుకున్నారన్న ఆరోపణ ఇంకా వినపడుతూనేఉంటుంది. ప్రతిపక్షాల నాయకులు కొందరు అమృత్‌సర్ బంగారు గుడి ఆవరణలోకి వెళ్ళి తమకి అపాయకరమయిన ఆయుధ సామగ్రి కనపడలేదని అనలేదా? శ్రీమతి ఇందిరా గాంధీ హత్య అనంతరం జరిగిన అత్యాచారాలకి బాధ్యులు ఎవరు? వారి మీద చర్యలు తీసుకున్నారా? సైన్యంలోనుంచి పారిపోతే పెద్ద నేరం అంటున్నారు కాని అలాగ పారిపోయిన సిక్కులని దండించరాదని కొందరు అంటున్నారు కదా?

ఐకమత్యం అన్నది పయి నుంచి రుద్దితే రాదు. వివిధ రాజకీయ పక్షాల నాయకులు చిత్తశుద్ధితో ఆత్మపరీక్ష చేసుకుని, పంజాబు విషయంలో మరింత నిజాయితీతో వ్యవహరించగలరని ఆశించాలి. అప్పుడే భావాలలో కూడా ఐకమత్యం కుదరటానికి అవకాశాలు ఏర్పడగలవు.

తెలుగు గంగ: రాయలసీమకు అన్యాయం - 3

(గత సంచిక తరువాయి)

ముఖ్యమంత్రిగారు బదావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 800 టి. యం. సి. నీటిని ప్రాజెక్టు లన్నింటికీ గత ప్రభుత్వం కేటాయించాడు, అని తిడుగతోడటం "మా వల్లకాదు" అనంటం అంటున్నారు. మరి గత ప్రభుత్వం నిర్ణయాలను ఎన్నింటిని తిరుగ తోడలేదు. రాయలసీమ అభివృద్ధే నా ధ్యేయం అంటున్న రామారావుగారికి రాయలసీమమీద నిజంగా అభిమానంఉంటే తెలుగుగంగకు కేటాయించిన నదీజలాలనుంచి వికరనీడు కేటాయించి కేంద్రప్రభుత్వ అమోదాన్ని వెంటనే తీసుకురావచ్చు కదా?

రామారావుగారికి వికరనీడు కేటాయింపునకు బదావత్ ట్రిబ్యునల్‌లోను 1981 అక్టోబరు ఒప్పందంలోను వీలు కల్పించబడిఉంది. బదావత్ ట్రిబ్యునల్ తీర్పులోని 15వ క్లాజులో ఈ విధంగా పేర్కొనబడివుంది.

ఈ ట్రిబ్యునల్ ఉత్తర్వులు విన్నంకాని విధంగా ఒక రాష్ట్రంలో తన ప్రాదేశిక పరిధుల్లోపల నీటి ప్రయోజనాలు పొందడానికిగానూ జలాలను క్రమబద్ధం చేసుకోడానికి ఆ రాష్ట్రానికివున్న అధికారాన్ని లేదా హక్కును ఈ ట్రిబ్యునల్ ఉత్తర్వులేని ఏదీ భంగపరచదు 1981 సంవత్సరం ఒప్పందంలో శ్రీశైలం ఎడమ కాలువకు 27.5 టి. యం. సి.ల. వికర నీటిని కేటాయిస్తూ చేసిన తీర్మానం. శ్రీశైలం ఎడమభ్రాంచి కాలువను చేపట్టి పూర్తి చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకగ్రీవంగా తీర్మానించాడు. ఎడమభ్రాంచి కాలువ (కుడి గట్టు కాలువకు చెందిన) రాయలసీమలో 2 75 లక్షల ఎకరాలకు సేద్యపు నీరు అందిస్తుంది.

ఇన్ని అవకాశాలు వున్నా పాత కేటాయింపులు తిరుగతోడుటకు వీలు లేదంటూ తెలుగుగంగ ప్రాజెక్టు అస్థిరత్వంతోను, రిగాదాలతోను కూడుకొన్న మిగులు నీటిని కేటాయించి కేంద్ర ప్రభుత్వ అనుమతి ఇవ్వలేదని చెప్పి కేంద్రము మీదికి నేరం నెట్టి ప్రాజెక్టు అమలు కాకుండా చేసిన ఎత్తుగడ అని తేలి తెల్లంఅవుతున్నది. రాయలసీమలోది ఇతర ప్రాజెక్టులకు మరియు తెలుగుగంగ ప్రాజెక్టుకు మిగులు నీరు కేటాయించాలనే రామారావు వాదాన్ని ఒక ప్రక్క సమర్థిస్తూ మరో ప్రక్క రాయలసీమకు న్యాయంచేకూర్చమని రాజకీయ పక్షాలు రెండు నాల్కల ధోరణి హాస్యాస్పదంగా వుంది.

1960 సంవత్సరంలో జాతీయ అభివృద్ధి మండలివాడు ఏర్పాటుచేసిన కమిటి సి. పి. డబ్ల్యు. సి. వారితో చర్చించి దేశంలో కట్టుదున్న ప్రాజెక్టులకు, కట్టబోయే ప్రాజెక్టులకు 75 శాతం "డిపెండ్ బిలిటీ" తీసుకోవాలనే సలహా ఇచ్చింది. కృష్ణానది నీటిని మండిజీ చేసేందుకు పై సలహాను పాటించాలని ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్రాలు అంగీకరించాయి. మరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలుగుగంగకు మిగులునీటిని కేటాయించి సి. డబ్ల్యు. సి. అనుమతి ఇవ్వలేదని ఆరోపణ చేయటంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని రాయలసీమ ప్రజలు అచ్చితంగా శంకిస్తున్నారు.

నిర్మాణ కార్యక్రమం-పథకం అమలులో ప్రాధాన్యతలు

రాయలసీమ మరు భూములకు నీరు అందించే నీటిపారుదల పథకం పని మందకొడిగా కొనసాగుతుండడము నెల్లూరులోని కందలేరు రిజర్వాయర్ పని తుదకు సాగుచుండటం వలన బనకచెర్ల క్రాస్ రెగ్యులేటర్. నుంచి నిన్నల వాగులోకి, నిన్నల వాగు నుంచి కుందు నదిలోకి, కుందు నదిలో నుండి పెన్నానదిలోనికి నదిని మద్రాసు పట్టణానికి కృష్ణానీటిని తరలిస్తారనే అనుమానానికి అవకాశ మేర్పడింది.

పథకానికి నిధులు

ఈ పథకానికి నిధులు మంజూరు చేసేపద్ధతి కూడా చాలా వింతగావుంది. పెరుగుతున్న ధరలనుదృష్టిలో వుంచుకుని అలోచిస్తే, 760 కోట్ల రూపాయలు పథకం ఐదు సంవత్సరాలలో పూర్తి కావాలంటే ఏడాదికి.సగటున 200 కోట్ల రూపాయలు కేటాయింప వలసి ఉంటుంది. గత రెండు సంవత్సరాలలో ఈ పథకంపై ఖర్చు పెట్టింది. మొత్తం కేవలం 75 కోట్ల రూపాయలు మాత్రమే అందులో ప్రధాన భాగం 60 కోట్లు తమిళనాడు ప్రభుత్వం అందించిన నిధులే. తమిళనాడు ఎక్కువ నిధులు కేటాయించినందు వల్లే కందలేరు రిజర్వాయరు పని వేగంగా జరుగుతోందని ప్రజలు భావిస్తున్నారు. వచ్చే ఐదేండ్లలో కందలేరు రిజర్వాయరు పని, పెన్నానది విభాగంలో జరగవలసిన పనులు మాత్రం పూర్తి అవుతాయని, రాయలసీమ నీటిపారుదల ప్రాజెక్టు జరుపవలసిన సాగునీటి పని నిరవధికంగా వాయిదా పడవచ్చునని ప్రజలు సంశయిస్తున్నారు.

కందలేరు రిజర్వాయర్‌కు పెన్నా నీరు:

కేవలం 50 శ. కో. ఘ. అడుగుల (75 శాతం అవలు) నీరున్న పెన్నా మీద మొత్తం 138 శ కో. ఘ. అడుగుల సామర్థ్యం గల రెండు రిజర్వాయర్లు నిర్మించడంలో ఉద్దేశ్యం వాటి వలన ప్రయోజనాల వివరాలపై ప్రభుత్వ నిపుణులు స్పష్టమైన సమగ్రమైన వివరణలు ఇవ్వవలసి వుంది. పెన్నా బేసిన్‌లోని కడపు నీడిక ఎగువ ప్రాంతాలను ఎండగట్టి ఆ నదికి చెందిన 100 టి. యం. సి. నీటిని నెల్లూరుజిల్లాకు సరవరా చేయడం చాలా విచారకరమైన విషయం.

ఇవేకాక మరికొన్ని ప్రశ్నలు సమాధానాలు లేకుండావుంది పోయినాయి. కాలువ మధ్య మార్గంలో జరుగు నీటి నష్టం (3 శ. కో. ఘ. అడుగుల) మరి స్వల్పంగావున్నాయని కొందరునిపుణులు భావిస్తున్నారు.కందలేరు రిజర్వాయర్‌లో 5 టి. యం. సి. ల నీళ్ళని నిల్వ చేసేందుకు అవసరమైన స్థలాన్ని తమిళనాడును ఆంధ్రప్రదేశ్ ఎందుకు కేటాయించవలసి వచ్చింది? ఆ రాష్ట్రంలో రిజర్వాయరు స్థలాలు లేకనా?

అనాడు తమిళులు 40 టి. యం. సి. ల కృష్ణా నీటిని మద్రాసు తరలించుక పోతున్నారు అనే నెపం మీద రాయలసీమకు వర ప్రసాదిని అయిన కె. సి. ప్రాజక్టును తుంగలో తొక్కి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేసుకున్నారు. ఆ రాజకీయ వారసులే నీరి రాజకీయ ప్రాబల్యం కోసం అదే 15 టి. యం. సి. ల కృష్ణా నీటిని తెలుగుగంగ పేరుతో దొడ్డిదారిన తమిళనాడుకు చేరవేసి తమ పట్టం గడువుకోవాలనుకుంటున్నారన్న సత్యం పై విషయాలవల్ల విదితమవుతున్నది. ఆ కుట్ర బహిర్గతం అవడం వల్ల మిగులు నీరు వివాదం సృష్టించి చేతులు దులుపుకోవాలనుకుంటున్నారు. ఈ మిగులు నీరు వివాదాస్పదం చేయడం ఆంధ్రప్రదేశ్‌కు నష్టదాయకం. త్రాగే నీటికి కూడా కట కటలాడుచున్న రాయలసీమమీద ఏ కాస్త అభిమానం ఉన్న రాయలసీమ పథకాలకు వికర నీరు కేటాయించమని ముఖ్యమంత్రి రామారావుగారికి సలహా ఇవ్వవలసినదిగా రాజకీయ పార్టీలకు రాయలసీమ ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నాను.

(అయిపోయింది)

- యం. వి. మైసూరారెడ్డి
(ఎం. ఎల్. ఏ.)

వేసవి వేడిమి నుండి తప్పించుకోవడమెలా?

ఆరోగ్య సూత్రాలు యొక్క దుష్ప్రభావం మనిషిమీద పడకుండా యుండేందుకు మానవుడనుసరించవలసిన విధానాలను ఆయుర్వేదం అతివిస్తారంగా తెలిపింది.

వేసవి వేడిమి సోకకుండా యుండాలంటే ముఖ్యంగా వేడిచేసే ఆహార పదార్థాలను సేవించడం పూర్తిగా మానివేయాలి. అనగా ఉప్పు, కారం, పులుపు ఇవెక్కువగా కలిసిన పప్పుకూరలు, ఊరగాయలు, పేపుడు కూరలు, నూనెతో తయారైన పలహారాలు, కనగపప్పు, పేడుకనగపప్పు, మామిడికాయలు మొదలగు వానిని మానివేయాలి.

శరీరానికి తలపచేసే ఆహారపదార్థాలైన పెసరపప్పు, పాలు, నెయ్యి, అరటిపండ్లు, పనస తొనలు, ద్రాక్ష పండ్లు, (పండుద్రాక్ష మరీమంచిది) బర్బూచరపండ్లు, దోసపండ్లు, పుచ్చకాయ పండ్లు, దానిమ్మపండ్లు, బాగాపండి పులుపుబాపనేలేని మామిడిపండ్లు (ఉత్తమ జాతికి చెందినవైతే మరీ మంచిది) కొబ్బరి, కొబ్బరినీళ్ళు, చెరుకు రసం,పాలతెల్లంతో తయారైనపానకం, పేలపిండి, మొదలగు వానిని విరివిగా వాడుకోవాలి.

కాషాయం రంగు, తెలుపురంగు గల నూలుబట్టలు వేడిమిని గ్రహించవు. పైపైన్చు విరోధిస్తాయిగాన పలుచగా యుండు పై విధములైన బట్టలనే ధరించాలి.

ఎండలో తిరగడం, వ్యాయామం చేయడం, స్త్రీ సాంగత్యం పరిహరించడం మంచిది.

తలంటుస్నానం గూడా వేడిమిని తగ్గిస్తుంది, తలంటుకు "చందనాదితైలం" గానీ "భృంగామలక తైలం" గానీ తలకు మాత్రం పట్టించుకుని, శరీరానికి "పిండతైలం" పూసుకుని స్నానం చేయడం మరీ మంచిది.

కొందరికి చన్నీళ్ళ స్నానంతో చెమట కాయలు వస్తాయి అట్టివారు గోరు వెచ్చని నీళ్ళతో స్నానం చేస్తే చెమట కాయలు రావు.

వేడిని పరిహరించడానికి తగిన ఆహారాన్ని అమర్చుకోలేనివారు "ద్రాక్షారసాయనం" అనే లేహ్యాన్నిగానీ లేక "కూష్మాండ రసాయనం"అను లేహ్యాన్ని గానీ 4-8 గ్రా. వరకు, లేక "ద్రాక్షాది చూర్ణం" "యష్టీ చూర్ణం" అను వీ రెండు చూర్ణాలను సమంగా కలిపి ఉంచుకుని దీన్నిగాని 2-4 గ్రా. వరకూ ఒక గ్లాసు కాచిన పాలలో కలిపి రెండుపూటల వాడవచ్చును. పైమందులన్నీ "ఇండ్ కాప్స్" సంస్థ విక్రయ శాలల్లో దొరుకుతాయి.

ఆయుర్వేద సాహిత్య శిరోమణి
- రాజరాజేశ్వర శర్మ

లేఖలు

గోహత్యా

ఆర్యా, పదిలక్షల పాడియావులను యు.యస్.లో నరకబడటానికి సిద్ధంగా నున్నాయి. ముందుగా మూతికి గుడ్డ కోసం వాత పెడదారట (31వ తేదీ దినపత్రికలు చూడండి)

ఎంత ఘోరమైనపాపం! ఇదే సంకలిస్తే దీనికి నిష్కృతి అంటూ లేదు.

మనుష్యులైన మనేమి, పశువులైన మనేమి వాటివల్ల ఉపయోగంపొంది, చివరికిలో తిండితవ్వకుండని. మనుష్యులై శేవదిని చేయుట. పశువులైతే కసాయివాని కమ్ముట కడుగలవాడు చేసేపనులు గావు. కాగా పాడియావుల నెవరు నరుకు కారు!

వారమూతికి పద్దు మరొక చోట పెట్టండి అంటారేగాని అసలు తంప పద్దని చెప్పడంలేదు, అమెరికాలోని కాదుణ్య సంఘాలు.

అసలు కడుణ మానవులకు ప్రాతిపదిక. వాల్మీకి చెప్పిన మొదటి శ్లోకం "మా నిషాద" యొక్క మాతృక కడుణ రామాయణ నిరాయుధీకరణ, అణుయుద్ధ నిషేధానికి మూలం కడుణయే.

ప్రపంచమంతా కడుణా సంఘాలున్నాయి, కాని ఈ దురంతాన్ని ఎవరూ ఆపలేరా? భారతదేశంలోని, ఇది మొదలైన భక్రవర్తులుఉద్భవించిన భారతజాతిలోని ఏ ధార్మిక సంఘమూ వీటిని రక్షించలేదా?

పి. నారాయణమూర్తి, రిటయిర్డ్ ఎస్.పి ఎమ్., దుస్తుంబాడ్, మచిలీపట్నం.

గ్రామ సహాయకుల నియామకం

ఆర్యా, గ్రామకరణములనుర్దుపరచి పన్నటినుండి రెవిన్యూ అధికారులు వడినది.శిస్తు వసూలు ఏ గ్రామ కరణం ఆ గ్రామమునకు వుండి శిస్తు వసూలు చేసినప్పుడే ఎకాయిలు పడుతూ వచ్చినవి. నేడు వారి స్థానే నియమింపబడిన గ్రామ సహాయకులు మండలములయందు నివాస ముంటున్నారు. వారు శిస్తువసూలు సమయమందు మాత్రం గ్రామములకు వచ్చుచున్నారు. ఏ రైతు ఏమి పైరు వేసినది, ఎంత చెల్లింం వలసినది వారికి క్షుణ్ణంగా తెలియదు. రైతు తెలిపిన విధముపై వారు శిస్తుజమచేసుకొనుచున్నారు రైతు గ్రామ సహాయకుల అవసరం నిమిత్తముమండలములకు వెళ్ళవలసివస్తుంది. సమయమునకు వారు అక్కడ ఉండరు.

ఎ. వెంకటరెడ్డి, కందులవారిపాలెం, పత్తైనపల్లి మండలం.

వాయిదా వెయ్యాలి

ఆర్యా,టైపురైటింగ్ మరియు ఇతర సాంకేతిక పరీక్షలు మే నెల 2 నుంచి ప్రారంభించాలని, అదేవిధంగా టైమ్ టేబుల్ తయారుచేసి, వివిధ టైపు ఇన్‌స్టిట్యూట్స్‌కు తెలియజేశారు టెక్నికల్ బోర్డు వారు. కాని ఏప్రిల్ 22 నుంచి మొదటి మరియు మూడవ సంవత్సరము బి. ఎ., బి. కాం., బి. యస్సీ పరీక్షలు జాగర్లమూడి యూనివర్సిటీవారు నిర్వహిస్తామని పేపర్లలో ప్రకటించారు. అంతేకాక మే 2 నుంచి బి. ఎ., బి. కాం., బి. యస్సీ ద్వితీయ పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

డిగ్రీ పరీక్షల నిర్వహణ ఇప్పటికే అధ్యాపకుల సమ్మెవలన ఆలస్యమైనందున, వాటిని ఇంకనూ వాయిదా వేసేందుకు తగదు. మరి విద్యార్థులు ఇటు డిగ్రీ పరీక్షలు,అటు టైపు పరీక్షలు ఎట్లా వ్రాస్తారు, బహుశా మే 2 నాటికి ప్రథమ, తృతీయ డిగ్రీ పరీక్షలు అయిపోతవి. కాని ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు చాలా ఇబ్బంది. టైపురైటింగ్ పరీక్షలను మే 15వ తారీకు నాటికి వాయిదా వేయవలసిందిగా లోటి టైపు విద్యార్థిగా జోడ్డువారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అళ్ళ నాగేశ్వరరావు, తృతీయ బి.ఎ.
చుండూరు- 522 318.

పంజాబు జాబు

పంజాబు ప్రజల్లారా!
ఉపద్రవం ముంచుకొచ్చింద
అప్రమత్తులై ఉండండి...
తీవ్రవాదం మళ్ళీ
చేస్తోంది హింసా నినాదం—
పంజాబు రాష్ట్రాన్ని
రావణ కాష్ఠంగా మార్చాలని.
పంజాబు దేశాన్ని
పంజాతో దాస్యం చేయాలని
పంజాబు ప్రజని
పంజరంలో బంధించాలని...
పిచ్చిపలకలు కంటుంది పెద్రరిశం
వచ్చి వారికలలు పరకండి ఊది
నిజం.
పిక్కు సోదిడుల్లారా..!
ఉక్కు హృదయుల్లారా...!
మీలో శూరత్వం కలదు—
మీకు వీరత్వం వలదు—
పెద్రరిస్టుల
పెద్రి చేట్టలు కట్టిపెట్టాలి.
శాంతి కపోతానికి పట్టం కట్టాలి
దేశానికి శాంతి సందేశము అందించాలి.
నిర్మలశ్రీ, అవనిగడ్డ.

ఉత్తరకాండ

-యమిశెల పద్మనాభప్రసాదు

13 వ సర్గ

అధలోకేశ్వరోత్పృష్టా తత్రకావేన కేనచిత్
నిద్రా సమభవ త్తీవ్రా కుంభకర్ణస్య రూపిణీ

తరువాత కుంభకర్ణునకు నిద్రాదేవి ఆవేశించింది అది సామాన్యం కాదు. బ్రహ్మ సంకల్పానుసారంగా రూపొందింది. చాలా తీవ్రమైనది. అవుపించలు ఆ దేవికి తొలిరూపు.

- : పడకటిల్లు : -

తతో భ్రాతర మానేతుం కుంభకర్ణోన బ్రవీద్వదః
నిద్రా మాం బాధతే రాజన్! కాంయస్వ మమాలయమ్ 2

దాని లక్షణాలు కనిపెట్టాడు కుంభకర్ణుడు. కొలువులో ఆసనాసీనుడై ఉన్న అన్నదగ్గర చెప్పాడు. రాజా! నిద్ర ఆవేశించి వాడ్తోంది, అవిచ్ఛిన్నంగా ఆ [illegible] ఇల్లు - ఓ పడకటిల్లు కట్టించు.

[సశేషం]

దినఫలం

12.4.1986 శనివారం శకసం॥ 1908 . చైత్రం

మేషం: అవసరాలకు కావలసిన డబ్బు అందగలదు. పొడుగూరి బంధువులో, పరిచితులో యింటికి రానున్నారు. కొంచెం అనారోగ్యకర.

వృషభం: నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడటం, విచిత్ర వస్తువేకర అవకాశం. ప్రముఖులతో పరిచయం. రాజకీయ ఎదిగిన వారికి యిబ్బందులు.

మిథునం: మాటకు విలువ హెచ్చుతుంది. బంధుమిత్రుల ఆదరణ ఉన్న, పదవకాశాలు లభ్యమవటంలో ఆనందం అతిశయిస్తు ఉద్యోగరీత్యా ప్రసిద్ధి.

కర్కాటకం: దూర ప్రయాణం కొందర విషయంలో. విదేశయానం కొందరకు క్షేత్రాటనం కొందరకు. ఆరోగ్య పెంపునకైన ప్రయాణం చెప్పదగిన దినం.

సింహం: లేనిపోని మాటలతో వృధా కాలక్షేపం. రాజకీయంగా మీకు ఎలాంటి మేలు జరుగదని, వ్యర్థమేనని గ్రహించగలుగుతారు.

కన్య: ఇది శుభదినం. గ్రహించి కష్టించిన మీకు మేలే. అనవసర కాలక్షేపమువల్ల ప్రయోజనం లేదు. మాట సంఘంలో చెలామణీ కాలేదే. అని బాధపడుతారు.

తుల: ఉద్యోగమందు పంకట పరిస్థితులుంటాయి. మీమాట నలుగురిలో చెలామణీ కాలేదని చింతపడుతారు. ఊరక లేనిపోని ఆలోచనలతో క్రొద్దుపుచ్చరాదు

వృశ్చికం: రాజకీయంగా మీ ఎత్తులు సాగిరావు. దినవలం అనుకూలంగాదు. విద్యావిధానాన పెంపు చేకూడట లేదని బాధపడతారు. గ్రహాపకూల్యతలే చేసినపనినే మరలా చేయవలసిరావచ్చు.

ధనుస్సు: వివుత్సాహ పడకండి, సాయంకాలానికి మీకు మేలు చేకూడుట నిశ్చయం. పదిమందిలో పేరు ప్రతిష్టలు అర్జించగలదినం, ఆర్థికంగా మేలుంటుంది.

మకరం: గ్రహించండి, ప్రయాణం వలన మేలుంటుంది. సాగించండి. వ్యాపారాన వికాసమున్నదని గ్రహించండి, ఇంట శుభకార్యాన్ని గూర్చిన చర్చలు కూడా ఉంటాయి.

కుంభం: అన్ని విధాలా మేలైన దినం, రాజకీయంగాకూడా అనుకూలమే. బంధుమిత్రులను కలసికొనుటకు యోగ్యమైన దినం. మాటకు విలువ పెరుగుతుంది.

మీనం: అభిమానుల ఆదరణ,ఆర్థికంగా బాగుండటం, అప్పులవసూలు కావటం. అన్ని విధాల మేలుగా ఉండటం, మూడవ వ్యక్తుల పరిచయం, యిత్యాదిమేళ్ళ సంగమం. గ్రహించాలి.

- విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



జ్యోతిశ్శాస్త్ర సలహాలు!

- కాళ్యయని (నక్షత్రనామం) — విజయవాడ.
  1986 లో వివాహమూడనలున్నాయి. ఇతర వివరాలు వ్రాయలేదు.
- జి. రామకృష్ణ — గుంటూరు.
  ఇంతవరకూ రాకపోతే 1988 లో వచ్చు గురు మహాదశలో ఉద్యోగ ప్రాప్తి.
- వాడవల్లి వెంకట సుబ్రహ్మణ్య శర్మ — హైదరాబాదు.
  ఇంతవరకు రాకపోతే 1987 డిశంబరు 3 వరకు గల గురు మహాదశా శుక్రాంతరంలోగా ఉద్యోగంలో ప్రమోషన్ వచ్చే సూచనలున్నాయి. గురు - రాహువులకు జపం ముఖ్యం.
- జనపాల అదినారాయణమూర్తి — అళ్ళగడ్డ.
  ఇంతవరకూ రాకపోతే 1986 జనవరి 13 నుండి 1989 జనవరి 13 వరకు గల రాహు మహాదశా శుక్రాంతరంలో ఇన్సూరెన్సు ఏజన్సీ తీసికొనవచ్చును. ప్రయోజనం వుంటుంది.
- అయ్యంకోమయాజుల వెంకట పద్మావతి — కాకినాడ.
  దశాశేషం వ్రాయలేదు. గ్రహస్థితి ననుసరించి జీవితం బాగానే వుంటుంది.
- ఏ. గోపీచంద్ — దర్శవరం.
  దశాశేషం వ్రాయలేదు. మకరరాశి ననుసరించి చదువు బాగానేవస్తుంది. సాంకేతిక విద్య చదువవచ్చు.
- జి. అనంతపద్మనాభగుప్త — హిందూపురం.
  వ్యాపారం చేస్తే నష్టం తప్పదు. 1987 లో ఉద్యోగ సూచనలున్నాయి. రవి జీవ రాహువులకు జపం చేయించడం మంచిది.
- ఇపటూరి వీరభద్రరావు — ఉండి.
  ఆరోగ్య విషయంలో శుక్ర మహాదశా రాహ్యంతరం వరకు బాగుండదు. సూర్యారాధన చేయండి. దశాశేషం వ్రాయలేదు.
- ఎం. వెంకటకృష్ణ — కాకినాడ.
  ప్రస్తుతం నడుస్తున్న గురు మహాదశలో సాధారణ జీవితం కూడా సాధారణంగానే వుంటుంది. దైవారాధన చేయండి.
- ఎం. వి. రమణమ్మ — నరియావల్లి.
  వివాహం ఇంతవరకు కాకపోతే రాహు మహాదశా శుక్రాంతరం వరకు వేచి ఉండవచ్చును. శుక్ర శని రాహు శేతువులకు జపం ముఖ్యం.
- ఎస్. రామారావు — గుంటూరు.
  ఇంతవరకు రాకపోతే, 1986-87 సంవత్సర మధ్యకాలంలో ఉద్యోగప్రాప్తి.
- డి. సుబ్బారావు — విజయనగరం.
  మిధునరాశిలో జన్మిస్తే 1986-87 సంవత్సరాలలో విద్యాభ్యాసం బాగా కొనసాగుతుంది.

దైవజ్ఞరత్న
పయ్యెటి భానుమూర్తి
తెల్లగాగుమ్మడిపండ్రావి గ్రహశాంతి, సర్పశాంతి, జనన కాల జాతకాలు, మొదలైనవి వ్రాసి, పత్రిక చూచిన తరువాత రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి. సమాధానాలు పరుసపత్రముతో ప్రతురించబడును.



పసరనీళ్ళ చెరువు - పనిచేయని ట్యాంకు

మంచినీటి పథకంవున్నా పసరునీరేగతి!

తుర్పు గోదావరి జిల్లాలోని పెద్దాపురం మండలానికి చెందిన రాయభూపాలపట్నం తీవ్ర మంచినీటి కొరతను ఎదుర్కొంటోంది. ఈ గ్రామంలో రెండువున్నర లక్షల రూపాయల విలువైన మంచినీటి పథకం ఉన్నా ప్రజలు పసరు నీరు తాగుతున్నారు. దీనికి కారణం మంచినీటి పథకానికి చెందిన గొట్టపు బావి చెడిపోవటమే. ఇది జరిగి నాలుగు నెలలు కావస్తున్నా ఇంతవరకు ఆ గొట్టపు బావిని బాగు చేయక పోవటం వల్ల ప్రజలు గత్యంతరంలేని పరిస్థితుల్లో ఒక చెరువులోని పసరునీరు తాగి కాలక్షేపం చేస్తున్నారు.

ఈ కాలుష్యం నీరువల్ల అనేకమంది రోగాలకు కూడా గురవుతున్నారు అయినా ప్రత్యామ్నాయ మంచినీటి వసరులు లేని కారణంగా ఆ చెరువులోని పసరు నీరే తాగవలసివస్తోంది ఈ గ్రామంలో అనేక బావులు ఉన్నా వాటిలో ఉప్పునీరు మాత్రమే పడింది. ఈ కారణంగా గ్రామస్తులు చెరువునీటిని మంచినీటిగా ఉపయోగించటం చాలాకాలంగావస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో జిల్లా వంటాయిలీరాబ్ ఇంజనీరింగ్ విభాగంవారు నాలుగు సంవత్సరాల క్రితం అర్భాటంగా మంచినీటి పథకం ఏర్పాటు చేశారు. అది తరచు మరమ్మతు కొస్తోంది.

ఈ మరమ్మతు ఖర్చులకు కూడా గ్రామపంచాయితీ వద్ద డబ్బులులేక పోవటంతో గొట్టపుబావి నాలుగునెలలుగా మూలపడి ఉంది. కాము సరైన మంచి నీళ్ళకు కూడా నోచుకోలేదని మహిళలు వాపోయారు. కనీసం వేసవిలోనయినా ఈ గొట్టపుబావిని బాగుచేయించి పసరు నీళ్ళు తాగే బాధ తప్పించవలసిందిగా మహిళలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

— శ్రీమతి పి. లక్ష్మి

"చంటిబ్బాయి"లో అల్లు రామలింగయ్య, చిరంజీవి, సుహాసిని

2 షెడ్యూల్స్ పూర్తిఅయిన "చంటిబ్బాయి"

"సప్తపది" వంటి చక్కని కళాత్మక చిత్రాన్ని నిర్మించిన నిర్మాత భీమవరపు బుచ్చిరెడ్డి తాజాగా డైనమిక్ హీరో చిరంజీవి నాయకుడుగా జంధ్యాల దర్శకత్వంలో నిర్మిస్తున్న చక్కని వినోద భరిత వర్ణచిత్రం "చంటిబ్బాయి" మార్చి 15 నుండి 20 వరకూ మద్రాసునగరంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన షూటింగ్‌తో రెండు షెడ్యూల్స్‌ను పూర్తిచేశారుట్టుంది.

ఈ చిత్రంకోసం ఇటీవల విజయా గార్డెన్స్‌లో —
"నేనో ప్రేమ పూజారి
ఏదీ పోదు చేయజారి
గుండెల్లో దాగే గుట్టులాగే గూడదారీ"
అంటూ సాగే చేటూరి గీతాన్ని బాలు పాడగా రికార్డు చేసారు. కథానాయకి సుహాసినిని టీజ్ చేస్తూ చిరంజీవి యీ పాటను చిత్రంలో పాడతారు.

"వినోదంతోపాటు సీరియస్‌గా సాగే ఓ విమర్శ కథాచిత్రమిది. గూడదారి పాత్రలో చిరంజీవి... వపపిట్టలా ఇరవై నాలుగుగంటలూ బాగే బాగుడుకాయలా సుహాసిని యీచిత్రంలో నటిస్తున్నారు. అల్లు అరవింద్‌ది ఓ విసూత్రపాత్ర కాగా మే 1 నుంచి 15 వరకూ వైజాగ్ రాజమండ్రి ప్రాంతాల్లో ముఖ్యమైన దృశ్యాల్ని... పాటలను చిత్రీకరిస్తాము. జూన్ 11 నుంచి 25 వరకూ జరిగే మరో షెడ్యూల్‌తో చిత్ర నిర్మాణం పూర్తి అవుతుంది. చంద్రమోహన్, జగ్గయ్య, సుధాకర్, వీరభద్రరావు, వేణు, అల్లు రామలింగయ్య, అడుణ, శ్రీలక్ష్మి, కృష్ణవేణి, యితర పాత్రధారులు" అని అన్నాడు భీమవరపు బుచ్చిరెడ్డి.

మల్లాది వెంకటకృష్ణమూర్తి, చేటూరి, లోకసింగ్, రంగారావు, గౌరంరాజు, పాణి, మోహన్ ముఖ్య సాంకేతికవర్గం. మాటలు... చిత్రానువాదం... దర్శకత్వం - జంధ్యాల.

— జగన్

సినిమా వార్తలు

కాశీబుగ్గలో స్త్రీ శిశు సంక్షేమ కేంద్రం

కాశీబుగ్గ, ఏప్రిల్ 11: ఎన్నోఏళ్ళుగా కోరుకుంటున్న "స్త్రీ శిశు సంక్షేమ కేంద్రాన్ని" ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీస్ అండ్ బాయిలర్స్ సంచాలకులు శ్రీ ఎ. ఎల్. మృత్యుంజయరావు ఇక్కడ ప్రారంభించారు, పలాస - కాశీబుగ్గలలో గల సుమారు 80 జీడిపప్పు తయారీ పరిశ్రమల్లో కార్మికుల పిల్లలకోసం పని చేసే తల్లులకోసం ఉద్దేశించబడిన ఈ కేంద్రం తొందరలోనే విస్తరించగలదన్న ఆశాభావం ఆయన వ్యక్తపరిచారు.

ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికులు శ్రీ ఎం. వి. రమణ, శ్రీ పద్మశివరావు ప్రసంగించారు.

తొలుత జీడిపప్పు తయారీదారుల సంఘ కార్యదర్శి శ్రీ ఎం. సూర్యనారాయణ గుప్త స్వాగతం చెప్పారు.

సభకి సంఘఅధ్యక్షులు శ్రీ నిహెచ్. శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు ఇంకా సి. టి. ఓ. శ్రీ ఎం. అప్పలనాయుడు, పలాస మేజిస్ట్రేట్ శ్రీ వై. వి. రామారావు, మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ విచ్చర్ల రాయుడు, డిప్యూటీ చీఫ్ ఫాక్టరీ అధికారి శ్రీ కె. వెంకటేశ్వరరావు, శ్రీ ఆర్. వి. వేంకటేశం ప్రసంగించారు. ఈ "క్రిస్మస్" నెలరోజుల్పండుకు అవిశ్రాంతుల్లో శ్రద్ధ వహించిన ఇన్స్పెక్టరు ఆఫ్ ఫ్యాక్టరీ అధికారిగా శ్రీమతి రజనీని ప్రత్యేకంగా పలు అభినందించింది.

ఇంత ప్రాముఖ్యం వహించే శ్రీ శిశుసంక్షేమ కేంద్రం ప్రారంభోత్సవానికి జిల్లా శ్రీ శిశు సంక్షేమ కేంద్రం నుంచి శ్రీమతి సూర్యకాంతం తప్ప, ఏ అధికారిణీ రానందుకు అందరూ ఆశ్చర్యం వెలిబుచ్చారు. సంఘం తరపున ముఖ్యఅతిథి శ్రీ ఎ. ఎల్. మృత్యుంజయరావుకు మెమెంటో అందజేశారు. (క)

మిరపపై వైరస్ నివారణ కృషి చేయాలి

రాజమండ్రి, ఏప్రిల్ 11: మిరప పంటపై వ్యాపించిన "వైరస్" వ్యాధి నివారణకు కృషి చేయవలసిన అవసరాన్ని గుర్తించాలని కృష్ణా-గోదావరి మండల వ్యవసాయ పరిశోధన కేంద్రం సలహా మండలి సమావేశాలలో పలువురు అభిప్రాయపడ్డారు.

స్థానిక శ్రీ వెంకటేశ్వర అనంతకళా కేంద్రంలో రెండు రోజుల పాటు ఈ సమావేశాలు జరిగాయి.

అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బి.వి. సుబ్బారావు ఈ "వైరస్" వ్యాధి నిర్మూలించటానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు.

రాష్ట్రంలో మిరుము పంట ఉత్పత్తి భారతదేశంలోనే ప్రథమ స్థానంలో వుందని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎల్. బి. జి. 17 అనే మిరుము విత్తనం అత్యధిక దిగుబడి ఇచ్చింది.

పెసలు పంట దిగుబడి పెంచటానికి కృషి జరుగుతోంది.

నువ్వులు, వేరుశనగ, ఆముదం వంటి నూనెగింజల ఉత్పత్తిలో ఎదురవుతున్న ఇబ్బందులు సమావేశంలో చర్చించారు.

డాక్టర్ ఎన్. శ్రీరామచంద్రమూర్తి, శ్రీ వి. వెంగారెడ్డి. వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (మార్కాపురం) శ్రీ ఎం. జి. కె. మూర్తి, సీనియర్ సైంటిస్టు శ్రీ ఎం. రాధామోహనరావు, శ్రీ జి. సత్యనారాయణ, రాజమండ్రి వ్యవసాయ [illegible] అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ డి. కృష్ణమూర్తి, గరికపాడు వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. వి. శ్రీరామచంద్రమూర్తి, డాక్టర్ [illegible] రాయుడు [illegible] ఈ సమావేశంలో [illegible] (పి)

మరణానుభూతి

ఒక "పెద్ద" మనిషి ఒక యోగివద్దకు వెళ్ళి ప్రణమిల్లాడు. "స్వామీ నాకు ఆధ్యాత్మిక జ్ఞానం పొందాలని వుంది. మీరు నాకు అశ్మకాంతి ప్రసాదించగలరనే విశ్వాసంతో మీవద్దకొచ్చాను. మీ బోధామృతం నాపై కురిపించండి" అని చాలా ఆడంబరంగా ఆయన్ని సంబోధించాడు.

వచ్చినవాడి వ్యవహారం కనిపెట్టిన యోగి అతడ్ని పరిశీలనగా చూచి "అయ్యో, నీకు కాలం సమీపించిందినాయనా. మహాఅయితే మరో పదిరోజులు ఉంటావేమో, ఇంత ఆలస్యంగా వచ్చావేం?" అన్నాడు.

పెద్ద మనిషి గొప్ప షాకు తిన్నాడు. ఎలాగో తేరుకుని "పదిరోజులే బ్రతుకు తానంటారా? అని అదుర్దాగా అడిగాడు. "అవును నాయనా. కాలయమదూత నీ వెనకాలే వున్నట్లు తోస్తుంది".

"నన్నేంచేయమంటారు? ఈపదిరోజుల్లో పని నాకేమైనా నేర్పగలరా? అడిగాడు. "ఈ కొద్దిపాటి వ్యవధిలో ఏమినేర్పగలను నాయనా? ఏళ్ళ తరబడి నేర్చుకుంటున్న వారికే దిక్కులేదు. నాలుగు రోజుల్లో ఈ విద్య అబ్బేనా?"

"పెద్ద" మనిషి ప్రాధేయపడ్డాడు. చివరకా యోగి "అయితే పరే ఇంటికి తిరిగి వెళ్ళు. పది రోజుల అనంతరం అప్పటికింకా బ్రతికుంటే, మళ్ళీ నా వద్దకు రా. అప్పుడు బోధిస్తాను. బతికి ఎవరి బావును ఎవరు కాయంగా చెప్పగలిగివున్నాడు? నా మాటే పొరపాటు వచ్చు" అన్నాడు.

ఆ మనిషి చాలా దిగులుతో ఇంటికి తిరిగి వచ్చాడు. అతడి గుమాస్తా ఎదురై "భలాని వాడు మీ బాకీ చెల్లించకుండా తిరుగుతున్నాడండీ. కోర్టులో దావా వేద్దామంటారా?" అని సంప్రదించాడు. పది రోజుల్లో దావు ముగ్గుతుందని ఆ యోగి అన్నప్పటి నుండి అతడి ధోరణి మారిపోయింది. "ఏమేమి తట్టుకు పోతాం లేవోయ్? ఇస్తే ఇస్తాడు, లేక పోతేలేదు. వదిలేయ్" అన్నాడు. ఇంత ఔదార్యం ఎలా వచ్చిందో గమాస్తాకు అర్థం కాలేదు. పెద్ద మనిషి ఎడమొహం పెడమొహంగా వుంటున్న మిత్రుల్ని బందువుల్ని ఆదరించసాగాడు. తనయావదాస్తీ తనసంతానానికిరాసి స్త్రీ, వాడుమర్యాలియానికి అలవాటుపడిన చెడిపోతాని, వారి విద్యాభ్యాసానికి మాత్రం కొంత వుంచి. మిగతా రచనమంతా ధర్మ స్థలం కిచ్చేశాడు.

ఇక నేర్పేదేముంది?

మనిషి చిక్కిపోయాడు, మతపరమైన గ్రంథాలు పఠించనారంభించాడు. పదోతేదీ రాగానే [illegible] ఏర్పరించి తన ఇల్లిమీద [illegible] యోగి వద్దకు [illegible] బయలుదేరాడు. మార్గం నందు [illegible] స్వామి అని చెప్పుకున్నాడు. ఈగరత్నమ్మ. అయినా ఇంకా రోజు ఇక్కడే, వేచి ధ్యానం చేసుకోమన్నాడు యోగి. పదిరోజులాంతరోజున కూడా ఏమీకాలేదు.

"ఇక నేర్పండి స్వామీ" అన్నాడు అతడు. "నేర్పేశాను కదా నాయనా" అన్నాడు యోగి. "ఏమి నేర్పారు. మీమాటలు నాకర్థం కావడం లేదు" అన్నాడు అతడు.

సరే, చెప్తాను విను. గత పదిరోజుల్లో విన్ని అర్థాలాడావు? ఎన్ని మందిని బాధించావు? ఎంత దొంగ వ్యాపారం చేశావు?"

"అలాంటివసలు తీలా లే స్తాను స్వామీ? బావు సమీపిస్తున్నది, ఇంకా ఈ పాపాలు ఎందుకుచేయాలని, ఉన్నదంతా నలుగురికీ పంచాను. ఈ చివరి దశలో శత్రువులు ఎందుకుండాలని అందరినీ సమాదరించి పంపించాను.

"పూర్వం విన్నుగురించి లోకులేమనుకుంటుండేవారు నాయనా?"

"నేనంటే ఎవరికీ కిట్టదిలేదు స్వామీ. నేను చాలా కఠినుడనని, దుర్మార్గుడినని అంటుండేవాళ్ళు."

"మరి ఇప్పుడేమంటున్నారు నాయనా?"

"బహుధా ప్రశంసిస్తున్నారుస్వామీ. నేనుదాతా యోగ్యుణ్ణని, ధర్మశీలుడని కీర్తిస్తూవున్నారు. నేనంటే అందరూ ఇష్టపడుతున్నట్లు కనిపిస్తున్నదిస్వామీ".

"మరి అందరూ విన్నుగురించి ఇలా భావిస్తున్నారని తెలిసినప్పుడు నీకు పశ్చాత్తాపంగా వుందా నాయనా?"

"లేశమిస్వామీ? నేనంటే ఇతరులకిష్టం, వారంటే నాకిష్టం".

"అయితే ఇంకేమి కావాలి నాయనా? ఈ పరస్పరానురాగం కన్నా మించిన ఆధ్యాత్మికత ఏమున్నది? తిన్నగా ఇంటికి వెళ్ళి హాయిగా బ్రతుకు"

దావు అనేది ఏనిమిషానైనా తటస్థించగలదనే విషయం తెలుసుకుని మసలుకోనాయనా, ఎవరినీ శత్రువులుగా పరిగణించవద్దు. ఈ పది రోజుల బట్టి ఎలా జీవిస్తున్నావో, ఇకముందు కూడా అలాగే జీవించు ఇదే యోగ రహస్యం. ఇదే జ్ఞానం అని చెప్పి పంపాడు.

- నీలంరాజు లక్ష్మీప్రసాద్

గుంతకల్లులో పత్తికొనుగోలు కేంద్రం కోసం అభ్యర్థన

గుత్తి, ఏప్రిల్ 11: గుంతకల్లులో రాష్ట్ర మార్క్‌ఫెడ్ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కార్మిక నాయకుడు శ్రీ విదుపాపిగౌడు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

తుంగభద్ర ఎగువకాల్వ ఆయకట్టు భూములలో ఎక్కువగా పత్తి పండిస్తున్నారు. కానీ వాటి లేక విడుదు పండించిన పత్తి యింకా రైతుల వద్ద నిలవ వుంది. వంట మీద అప్పులిచ్చిన వ్యాపారులు బాకీలు తీర్చాలని రైతుల్ని చేస్తున్నారు. రైతులను అదుకోవడానికి వెంటనే పత్తి కొనుగోలుకేంద్రం ప్రారంభించాలని శ్రీ విదుపాపిగౌడు కోరాడు.

థియేటర్‌కు సబ్సిడీ యివ్వాలని సూచన

వెనుకబడిన ప్రాంతం రాయలసీమలో సినిమా థియేటర్లు నిర్మించే వారికి 20 శాతం సబ్సిడీ, 80 శాతం రుణం మంజూరు చేయాలని శ్రీ శ్రీనివాసా థియేటర్ డిస్ట్రిబ్యూటరు శ్రీ పత్తిరాజగోపాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. ప్రభుత్వం ప్రస్తుతం పదిశాతం సబ్సిడీ, 50 శాతం రుణం మంజూరు చేస్తోంది.

ఆపరేషను థియేటరు లేదు

గుంతకల్లు ప్రసూతి కేంద్రంలో అపరేషను థియేటరు ఏర్పాటు చేయాలని మునిసిపల్ కౌన్సిలరు శ్రీమతి కాతుంబీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

గుంతకల్లు పట్టణ జనాభా లక్షదాకా వుంది. పరిసరాల నుంచి కూడా మహిళలు ప్రసూతి కోసం యిక్కడికి వస్తారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాని, ప్రసూతి కేంద్రంలోకాని అపరేషను థియేటరులేదు. సంపన్నగృహిణులు ప్రసూతి సమయంలో అపరేషను అవసరమైతే బెంగుళూరుకో, హైదరాబాదుకో పోతారు. బీద కుటుంబాల గర్భిణులు యిబ్బంది పడుతున్నారు. పురోహిత సంఘంవారు శ్రద్ధ తీసుకొని అపరేషను థియేటరు ఏర్పాటుకు కృషి చేయాలని కాతుంబీ కోరారు.

భూబకాసురులను తొలగించండి

గుత్తి మండ[illegible] పట్టణాలలో ప్రభుత్వ భూములను [illegible] పట్టణ చేసిన వారిని తొలగించాలని [illegible] తరపున పత్రికా [illegible] (పి)

మార్కాపురంలో నర్సు శిక్షణ పాఠశాల

మార్కాపురం, ఏప్రిల్ 11: పట్టణంలో నర్సస్ ట్రయినింగ్ అవసరత అవశ్యకత వున్న కారణంలో నర్సస్ స్కూలు ప్రారంభించటం ఎంతో ఆనందదాయకమని కాసన పట్టుడు శ్రీ కె. వి. కొండారెడ్డి అన్నాడు. సత్యనారాయణ నర్సస్ ట్రయినింగ్ స్కూలును అయన ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా స్కూలు కరస్పాండెంటు శ్రీ సత్యనారాయణరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ఈ పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణులైన మహిళలకు ప్రవేశం కలదని. హాస్టలు వసతి కల్పించామని, శిక్షణ పొందే మహిళలకు సాంఘిక సంక్షేమ శాఖవారు నెలకు అరు వందల రూపాయలు శిక్షణ భృతి అందజేయగలరని చెప్పారు.

ఈ సమావేశానికి గుండంచెర్ల సర్పంచ్ శ్రీ యి. లక్ష్మీరెడ్డి అధ్యక్షత వహించారు. కార్పొరేటరు సర్పంచ్ శ్రీ కొండారెడ్డి శ్రీనివాసారెడ్డి తదితరులు పాల్గొన్నారు (క)

ఆంధ్రపత్రిక పాఠకులకి చక్కటి అవకాశం!

కళ్యాణవేదిక
ఉచిత సమాచారం

వధూవరుల సమాచారము ఉచితంగా
ప్రతి బుధవారం ప్రకటిస్తాము.
సమాచారం పంపేవారు
ఈ దిగువ నిబంధనలు పాటించాలి.

* వరుడు/వధువుకి సంబంధించిన వివరాలు సమగ్రంగా, అక్షరాలు 150 అక్షరాలకు మించనట్లుగా తెలుగులోనే స్పష్టంగా వ్రాసి పంపాలి.
* వరుడు/వధువు తల్లిదండ్రులు, సంరక్షకులు కాము యిచ్చేసమాచారము నా స్వతమని, ఎవరినీ కించపర్చే విషయము అందులో లేదని హామీ ఇవ్వాలి.
* సమాచారం పంపేవారి పేర్లు వగైరా రహస్యంగానే వుంచబడతాయి. ప్రతి ప్రకటనకు ఒక బాక్సు నెంబరు కేటాయించి, వచ్చిన జవాబులు ఉచితంగానే వాటికి సంబంధించినవారికి వెంట రోజులోపు పంపడం జరుగుతుంది.
* ఈ స్కీము కులమత వర్గ బేధాలు లేకుండా అందరూ వుపయోగించుకోవచ్చును.
* అందిన సమాచారము ప్రతి బుధవారం అని అందిన వరుసక్రమంలో ప్రకటించబడుతుంది. వీటిని త్రిప్పి పంపే ప్రసక్తి లేదు. కావున స్వంత అడ్రసుగల కవర్లు, లేదా స్టాంపులు జతపర్చకూడదు.
* ప్రకటనకు ఏదైన అవర్ణమైనదిగా తోచినపుడు వాటిని వెయ్యకుండా అవుచేసే హక్కు పత్రికకు వుంటుంది.
* ఇతర వివరములైన ఉత్తర ప్రత్యుత్తరములకు అవకాశం లేదు. ఫోటోలు పంపకూడదు.
* సమాచారము పంపేవారు ఈ దిగువ కూపను పూర్తిచేసి, స్థానిక ఏజెంటుకే పంపకం చేయించి పంపాలి. కూపను జతపర్చనియెడల పరిశీలించబడవు.
* కళ్యాణ వేదిక ద్వారా సంబంధం కుదిరి వివాహం జరిగిన వధూవరుల ఫొటోలు ఉచితంగా ఆంధ్రపత్రికలో ప్రకటించగలము. ఏ తేదీన ప్రకటన పడినది తెలియజేస్తూ ఫోటోలు జతపర్చి "కళ్యాణ వేదిక ఫోటో ప్రకురణార్థం" అని వ్రాసి పంపవలెను.

కళ్యాణవేదిక ఉచిత సమాచార కూపను

పేరు .....

చిరునామా .....

..... పిన్‌కోడ్.....

స్థానిక ఆంధ్రపత్రిక
ఏజెంటు [illegible]

విబంధ దేశాల ఐకమత్యం: భగత్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:

అలీనదేశాల మధ్య ఐకమత్యం అవసరాన్ని విదేశాంగమంత్రి శ్రీ బిరేంద్ర సింగ్ నొక్కివక్కాణించారు.

వచ్చేవారం ఇక్కడ అలీనదేశాల విదేశాంగ మంత్రుల సమావేశాలు జరుగనున్నవి. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ "అలీనోద్యమం ముందున్న సమస్యలపై ఇరిగిన పదకుండలో మాట్లాడుతూ, పశ్చిమంలో పెద్దఎత్తున ఉద్యమంగా అలీనోద్యమం ఐక్యత, పటిష్టత మన లక్ష్యాలు అవుతాయని శ్రీ భగత్ అన్నారు. అలీనోద్యమంలో 101 దేశాలు వున్నాయని, వివిధ రకాలుగా వ్యవస్థలున్న దేశాలుకలవని, అలాంటప్పటికి ఐకమత్యాన్ని పరిరక్షించడంలో కృతకృత్యులమయ్యామని భావిస్తున్నామని శ్రీ భగత్ అన్నారు.

ఈ నెల 16 నుండి 4 రోజులు ఇక్కడ జరిగే అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో నిరాయుధీకరణ, పశ్చిమాల ఆర్థిక పరిస్థితులు, దక్షిణాఫ్రికా, గల్ఫ్ యుద్ధం, పాలస్తీనా సమస్య, అమెరికా, పరిస్థితి ప్రముఖంగా తరచుకు వస్తాయని శ్రీ భగత్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

అణ్వస్త్ర నిరాయుధీకరణ అలీనోద్యమ ప్రధాన లక్ష్యం. భారత్ గత మూడేండ్లుగా ప్రపంచ శాంతి కృషిలో నిమగ్నమై వుంటుంది. పెట్టుకొని వుంది. అణ్వస్త్ర నిరాయుధీకరణకు ప్రధాన ప్రాధాన్యతనిస్తుంది కేవలం అలీనోద్యమ లక్ష్యమే కాదు అని శ్రీ భగత్ అన్నారు.

న్యాయమైన, సమానమైన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను సాధించడం మరో లక్ష్యం. ఈ విషయంలో అలీనోద్యమం పూర్తిగా కృతకృత్యం కాలేదన్నారు.

ఈ సారి అలీనోద్యమ అధినాయక సమావేశం జింబాబ్వే రాజధాని హరారేలో జరుగుతుంది. దక్షిణాఫ్రికాలో పరిస్థితి పట్ల అలీన దేశాల ఆందోళనను పెల్లడించడానికి, దక్షిణాఫ్రికా సమస్యనుఎదుర్కొంటున్నదానికి కృతనిశ్చయంతో వున్నామనడానికి అధినాయక సమావేశాన్ని హరారేలో జరుపుతున్నామని శ్రీ భగత్ అన్నారు.

గల్ఫ్ దేశాలలో శాంతి కోసం అలీనోద్యమ దేశాలు తమ కృషిని కొనసాగిస్తాయని, పాలస్తీనా సమస్యకు న్యాయమైన, శాశ్వతమైన పరిష్కారం అవసరమని, మధ్య అమెరికాలో జోక్యం విదాలాలను వ్యతిరేకిస్తున్నామని శ్రీ భగత్ అన్నారు.

నగరంలో తొలి ప్రపంచ ఉర్దూ మహాసభ

హైదరాబాదు, ఏప్రిల్ 11

వచ్చే నవంబర్‌లో హైదరాబాద్‌లో జరుగనున్న తొలి ప్రపంచ ఉర్దూ మహాసభలకు ప్రాధాన్యతనివ్వడానికి శ్రీ రాజీవ్ గాంధీ అంగీకరించారని అలీన భారత ఉర్దూ విద్యా సంఘం అధ్యక్షులు, మహాకవి అలీ సాహెబ్ పాషా నేడిక్కడ విలేకరులకు తెలియచేశారు. శ్రీ పాషా ప్రపంచ ఉర్దూ మహాసభలకు కన్వీనర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

తన నివాసగృహంలో 11 సంధి పత్రికల ద్వారదం ఇటీవల న్యూఢిల్లీలో శ్రీరాజీవ్‌ని కలిసినప్పుడు ఆయన తన అంగీకారాన్ని తెలిపారని ఈ పత్రికలకు శ్రీ పాషా పేర్కొన్నారు.

దేశంలో మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి, ఉర్దూ బోధన భాషగా ఉన్న విద్యాలయాల్లో విద్యార్థులకు తలెత్తుతున్న అసౌకర్యాల గురించి చివరలంగా తాము ప్రధానికి, కేంద్ర మంత్రులకు, ఏ.ఐ.సి.సి. నాయకులకు మహాజర్లు సమర్పించినట్లు ఆయన వివరించారు.

హైదరాబాద్‌లో ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా రిజిస్ట్రేషన్ భవన నిర్మాణానికి రు. 30 లక్షలను ప్రత్యేక గ్రాంటుకింద మంజూరు చేయాలని ప్రధాని కలిసిన సందర్భంలో తాము ప్రధానిని కోరినట్లు కూడా శ్రీ పాషా అన్నారు.

ప్రధానిని కలిసిన బృందంలో హైదరాబాదులోని ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్.ఎ.పటేల్‌ఖాద్రీ, హైదరాబాద్ ముస్లిం విద్యాసంఘం కార్యదర్శి శ్రీ అహ్మద్ అలీఖాన్ ప్రభృతులున్నారు.

మాస్కో, ఏప్రిల్ 11

నోబెల్ బహుమతి పొందిన ఏకైక రచయిత లియోనిడ్ లియోనోవ్ (75) ఈ నెల 7న ఇక్కడ మరణించారు. 1975లో ఈయన, దేశ ఆర్థిక శాస్త్రజ్ఞుడు శ్రీ కాంటోరోవిచ్ అనే శాస్త్రవేత్తకు యిచ్చిన నోబెల్ బహుమతిని పంచుకున్నారు.

శోభరాజ్ పారిపోయిన కారు దొరికింది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

కిలటనెలలో అంతర్జాతీయ నేరస్థుడు శోభరాజ్ మరికొందరు వైదీలో కలిసి పారిపోయినకారు ఈనెల9వ తేదీనపోలీసులకు దొరికింది.ఢిల్లీ రవాణాశాఖనంబరుతో (డబ్లూడీఎ 9961) ఉన్న తెల్లరంగు ఎంబాసీ కారును వైదీలు పారికి ముందే కోనుగోలు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అల్వార్ సమీపంలో దొరికిన ఈ కారు అంతకుముందు బాలా నుంచి చేతులు మారిందనీ, లోగడ ఈ కారును వాడిన యజమానులందరికీ కాస్తో కూస్తో అక్రమ వ్యవహారాలలో జోక్యమున్నట్లు తెలుస్తున్నదని పోలీసులు వివరించారు.

ఇతిహాస్‌జైలు నుంచి శోభరాజ్‌ను తాను ఢిల్లీ కమిషనర్లు దాటేందుకు ఈ కారును వైదీలు వినియోగించారని అనుమానిస్తున్నారు.

పరారీకి ముందుకూడా ఒకసారిస్వయంగా జైలు బయటికెళ్ళి షాపింగ్‌చేసి వస్తూ, మోండ్రెస్స్ (పత్తి మంచం) కూడా తెచ్చినట్లు, పారిరోజున దానినే పళ్ళరవంలో కలిపి జైలు సిబ్బందికిచ్చినట్లు కూడా శోభరాజ్ తెలిపాడు.

జోకులేస్తున్న శోభరాజ్

విలియమ్సంగ్ పేరుతో సమాచారం అందుకున్న పోలీసులు, శోభరాజ్ కలిసి పారిపోయాడని పెక్కు వేరాలు చేసినట్లు తెలుస్తున్నది. ఈ చొరవకు నవీన్‌కుమార్ అనేమాడుపేడుతో గోవాలో వ్యవహరిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

పోలీసుల కథనం ప్రకారం అజయ్ చౌధురి, శోభరాజ్ కలిసి థాయ్‌లాండ్‌లో పెక్కు నేరాలు చేసినట్లు తెలుస్తున్నది. ఈ చౌధురి నవీన్‌కుమార్ అనేమాడుపేడుతో గోవాలో వ్యవహరిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

శోభరాజ్, దేవిందర్‌పాల్, అజయ్‌సింగ్ అనే వ్యక్తులు ఈ కారు ఇస్తారు పి.ఎ.పి.ఎ.పి.ఎ. పోలీసులు అన్నారు.

జైలు మార్చినందుకు రు. 30 వేల లంచం

తీహార్ జైల్లో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉన్నా ఒకటో నెం జైలు నుంచి మూడో నంబరు జైలుకు తనను మార్చినందుకు గాను ఒక జైలు ఉద్యోగికి రు. 30 వేలు ముట్టచెప్పానని శోభరాజ్ చెప్పాడు.

శోభరాజ్‌ను ఇప్పుడు ఢిల్లీలోని అశోక్ విహార్ పోలీస్ స్టేషన్లో తరచి తరచి ప్రశ్నిస్తున్నారు.

పరారీకి ముందుకూడా ఒకసారిస్వయంగా జైలు బయటికెళ్ళి షాపింగ్‌చేసి వస్తూ, మోండ్రెస్స్ (పత్తి మంచం) కూడా తెచ్చినట్లు, పారిరోజున దానినే పళ్ళరవంలో కలిపి జైలు సిబ్బందికిచ్చినట్లు కూడా శోభరాజ్ తెలిపాడు.

అమెరికా చే అణ్వస్త్ర పరీక్ష

వాషింగ్టన్, ఏప్రిల్ 11

రష్యా హెచ్చరికను దిక్కరించి అమెరికా మిన్న నెవేడా ఎడారిలో భూగర్భ అణ్వస్త్ర పరీక్షను జరిపింది.

అమెరికా అణ్వస్త్ర పరీక్షను జరిపితే, గత ఆగస్టు నుండి అణ్వస్త్ర పరీక్షలను జరపకుండా ఏకపక్షంగా కొనసాగిస్తున్న మారాటోరియంకు స్వస్తి చెబుతానని రష్యా హెచ్చరించింది.

అమెరికా మిన్న జరిపిన అణ్వస్త్ర పరీక్ష 758వది. ఈ ఏడాది అమెరికా ప్రకటించిన రెండవది. గత మంగళవారం నాడే ఈ అణ్వస్త్ర పరీక్ష జరపవలసింది. వాతావరణ పరిస్థితుల కారణంగా రెండు వారాలు ఈ పరీక్ష వాయిదావేయడం జరిగింది. 20 కిలో టన్నులకు లోబడిన శక్తి వంతమైంది.

1974లో రష్యా, అమెరికా కుదుర్చుకున్న అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం ప్రకారం 150 కిలో టన్నులకు మించిన శక్తివంతమైన పరీక్షను నిర్వహించరాదు. ఈ పరీక్షలు కనీసం సంవత్సరానికి ఒకటి వుండాలి.

భూగర్భ అణ్వస్త్ర పరీక్షలన్నిటిని నిలిపివేయడానికి అమెరికా, రష్యా సంప్రతింపులను కొనసాగిస్తాయి.

మిన్న అమెరికా ప్రేరిత అణ్వస్త్రం రహస్య పేరు "మైటీ ఓక్" ప్రెసిడెంట్, ఎం.ఎక్ అనే బంధాంతర పేరులేనిది. స్టార్‌వార్స్‌కు సంబంధించిన కొన్ని శిక్షణలతో ప్రయోగించేందుకు ఈ అణ్వస్త్రం ఉద్దేశించబడిందని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

గుప్త దనం అదుపే లక్ష్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

అదాయపు పన్ను, అమ్మకం పన్ను ఎగవేతను నిరోధించడానికి, గుప్త ధనం వ్యాప్తిని అదుపు చేయడానికి ఇటీవల ప్రకటించిన మెద్వతో పథకం ఉద్దేశించబడిందని ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ హూడా లోక్‌సభలో చెప్పారు.

శ్రీ మదుదండవతే ప్రశ్నకు సమాధానమిస్తూ మెద్వతో పథకం ప్రవేశపెట్టినందువలననే తయారయిన అన్నిరకాల పద్దుల తరలు పెరిగిపోయాయని చెప్పడం సత్యం కాదన్నారు. ఈ పథకం క్రొత్తదేమీకాదని మెమరీ వాటిపై కొత్త మెరుగులు దిద్దబడినవి వివరించారు. ప్రత్యామ్నాల సమీకరణకు బాగా ఆలోచించే ఈ పథకం గురించి నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

అనుసరించవలసిన పద్ధతులను సూక్ష్మ స్థాయి పెక్కుర కాల వస్తువులను ఎక్సయిజు సుంకం పరిధిలోకి తీసుకువచ్చే ప్రయత్నం జరిగిందన్నారు.

జర్నలిస్టుల పుట్టుపూర్వోత్తరాలు

పాలక పక్షం ఇం.కాంగ్రెసు నిమిత్తించే పత్రికాప్రచురణం. సీనియర్ జర్నలిస్టుల పుట్టు పూర్వోత్తరాలు తెలిపే వివరాలను సూచివారి [illegible] చేయడం జరిగినట్లు [illegible] శ్రీ అమిత్ [illegible] శ్రీ [illegible] ప్రకటించారు.

కాశ్మీర్‌లో గట్టి బందోబస్తు

జమ్ము, ఏప్రిల్ 11:

పంజాబ్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలు మళ్ళీ తోడుగా సాగుతున్నందున జమ్మూకాశ్మీరులో భద్రతాదళాలు పటిష్టం గావించబడినట్లు అధికారవర్గాల వారు తెలిపారు. బాంబులు, విమానాశ్రయాలు మరి పరమయిన సంస్థలు మరుగునాడోల్లో పోలీసుబలగాలు [illegible] చెప్పారు. రెండురాష్ట్రాల [illegible] పాలా మిలిటరీ బలగాలు [illegible] నున్నాయి. సిక్కు విద్యార్థి సమాఖ్య దండమీతత్వంలో ఈనెల 13న అమృతసర్‌లో "సర్వ్‌ఖాల్సా" జరుపదలచిన కారణంగా భద్రతాదళాలు సన్నద్ధం చేశామన్నారు.

పరిహారులు మునిసిపాలిటీ, పర్యవేక్షణ పోలీసు చౌకీలను జమ్ములో పెక్కు చోట్ల నెలకొల్పుతామని ఉపద్రవం వాటి చెప్పాడు. సిక్కువిద్యార్థి సమాఖ్య కిర్యాయ [illegible] కార్యకర్తలు 25మందిని జమ్ము [illegible] పోలీసులతో విచ్ఛిన్నంగా [illegible] తెలిపారు. [illegible] అంతరగతిలో [illegible] శ్రీ అమిత్ [illegible]

ఆ ప్కో ఉద్యోగుల ఊరేగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 11

వేతనాల స్కేళ్ళను సవరించాలని డిమాండ్ చేస్తూ ఆప్కో ఉద్యోగులు శుక్రవారం బషీర్‌బాగ్‌లోని తమ కార్యాలయంనుండి పబ్లిక్‌గార్డెన్‌కి ఊరేగింపు నిర్వహించారు.

వేతనాల సవరణకై ప్రభుత్వం నియమించిన వేతన సవరణ సంఘాన్ని రద్దు చేయాలని కోరుతు దేశ వ్యాప్తంగా ఆప్కోసిబ్బంది ఈ నెల 4వ తేదీనుండి నిరవధిక సమ్మెజరుపుతున్నారు.

దేశవ్యాప్తంగా 370 యూనిట్లలోని 2100 మంది సిబ్బంది నిరవధిక సమ్మె వల్ల ఆప్కోకు రు. 2కోట్ల అమ్మకాలు పోయాయనీ, పరిణామంగా రు. 50 లక్షలు లాభం నష్టపోవడం జరిగిందనీ ఆప్కో ఉద్యోగుల, సిబ్బంది సంఘం సంయుక్త కార్యదర్శి కన్వీనర్ శ్రీ ఎన్. యాదయ్య తెలిపారు.

ఊరేగింపు అనంతరం తమ కోర్కెలతో కూడిన వినతిపత్రాన్ని ఒక ప్రతినిధి బృందం పబ్లిక్‌గార్డెన్‌లో వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యానికి సమర్పించింది.

శ్రీశైలంలో తెలుగు విశ్వవిద్యాలయ సాంస్కృతిక కేంద్రం

అత్మకూరు, ఏప్రిల్ 11:

తెలుగు విశ్వవిద్యాలయం జాతి సమైక్యతను పరిరక్షిస్తూ, తెలుగు భాషాభివృద్ధికి, పరిశోధనకు కృషి చేయగలదన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీశైలంలో తెలుగు విశ్వవిద్యాలయం సాంస్కృతిక కేంద్రాన్ని ప్రారంభించడానికి గుడువారం శంఖుస్థాపన చేశారు.

సభకు అధ్యక్షత వహించిన విద్యామంత్రి శ్రీ ముద్దుకృష్ణమనాయుడు: తెలుగు విశ్వవిద్యాలయానికి యితరవరకు రు. 40కోట్లు నిధులు చేశామని అన్నారు. సభలో మంత్రులు శ్రీ కిష్టమూర్తి, శ్రీ పాలాబాబ్, శ్రీ యడిరాజారావు, వసంత నాగేశ్వరరావు, శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ మూలాటిదాణప్ప జిల్లా కాసనసభ్యులు పాల్గొన్నారు.

శ్రీశైలం న్యూఢిల్లీ శ్రీ రాంగులో రు. 20 లక్షల ఖర్చుతో నిర్మించే దర్బార్ హాలును ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ కేంద్రానికి తన ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని, ప్రజలు శ్రీశైలి జాతిసమైక్యతా భావాలను అనుసరించాలని అన్నారు.

శ్రీశైలి మెమోరియల్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వెంకటేష్. ఈ కేంద్రనిర్మాణానికి కోటిరూపాయలు ఖర్చు కాగలదనీ, ప్రభుత్వం రు. 12 లక్షలు విరాళం చేసే ఏడు రాష్ట్రాలవారిని సమకూర్చిందనీ తెలిపారు.

తొలుత ముఖ్యమంత్రి శ్రీ రామారావు త్రిశూలధారి, మల్లికార్జునుల ఆలయాలు సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో శివతాండవ నృత్య ప్రదర్శనను ప్రారంభించారు. ఆలయంలోని వీరభద్ర, కాళికలకు రజతసర్వాంగ కవచాలను బహూకరించారు. (రం)

లంచగొండి అధికారి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 11

అక్రమంగా అప్పులను సంపాదించిన ఒక దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారిని లంచం తీసుకున్న ఒక గ్రామసర్పంచుతో పట్టుకుని ఏసీబీ విరోధకశాఖ అధికారులు పట్టివేశారు. వారిని ఉద్యోగాల నుంచి బర్తరఫ్ చేయవలసిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

విజయవాడ పాతబస్తీలోని శ్రీ వసంత మల్లికార్జునస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మక్కెనుల రామకుందారావు వలంటరీగా అక్రమంగా అప్పులు సంపాదించడానే సమాచారంతెలుసుకున్నవల్ల విజయవాడ, చోడవరం, రొయ్యూరులలోని అతని ఇళ్ళపై ఏకకాలంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. అయనకు పెక్కు ఎకరాల పొలాలు, ఇళ్ళస్థలాలు, లారీలు, ఇంటి సామగ్రి లక్షల రూపాయల విలువ చేసేవిగావున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని ఎ.సి.బి. అధికారులు చెప్పారు.

అయన గతంలో శేషగిరిపల్లిలో పని చేసి ఇటీవల విజయవాడకు వచ్చారు.

ఇదిఇలావుండగా రామారెడ్డి గ్రామపంచాయితీలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేసే రంగారావ్‌ను కూడా తాము అరెస్టు చేసి సొంతపూచీకత్తుపై విడుదల చేశామని వారు తెలిపారు. ఇంటి కిర్యాదానికి అనుమతించడానికి ఒకవ్యక్తినుంచి అతను రు. 150 లంచంగా తీసుకున్నాడని వారు పేర్కొన్నారు.

వెండి బంగారు ధరలు

బొంబాయి, ఏప్రిల్ 11

వెండి అరంధర	రూ	4052-00
ముగింపు ధర	రూ	4062-00
ఫ్యూచర్స్ బంగారం	రూ	[illegible]
ముగింపు ధర	రూ	210 [illegible]
22 కారట్ల బంగారం	రూ	1994-00
ముగింపు ధర	రూ	2007-00

సంక్షేమపథకాలప్రయోజనాలుగిరిజనులకుఅందాలి: ప్రధాని

రేపల్లి, ఏప్రిల్ 11:

గిరిజనులు నివసించే ఇతరవర్గాల తోపాటు అభివృద్ధి చెందడానికిగాను శేంద్రం తాను అమలుపరచిస్తున్న సంక్షేమ తర్యాల ప్రయోజనాలు వారికి అందేట్టు చూస్తుందని, అందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ తెల్పారు.

భద్రాచలంకు 60కి.మీ మీదట్లదూరం లోనున్న ఈగిరిజన క్షుగామంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ గిరిజనులు, అదివాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వ్యక్తంగా తెలుసుకోవడానికి తాను గత 18 నెలలలో దేశంలోని మారుమూల ప్రాంతాలలో పర్యటించానని ప్రధాని తెల్పారు.

గిరిజన ప్రాంతాలు సాధించిన పురోగతిని తాను స్వయంగా చూశానని, శేంద్రం గిరిజన ప్రాంతాలలో కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంభించిందని ఆయన తెల్పారు.

గిరిజన ప్రాంతాలకు ఆహారధాన్యాలను పరిశ్రమలుగా తగ్గించి కిలో రూ. 1.85కు సబ్సిడీ చేయడం జరుగుతున్నదని, 7వ ప్రణాళికాంతానికి దేశంలోని పేదరిక సమస్యాత్మక గ్రామంలో మౌలికసౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ప్రధాని తెలియజేశారు.

